RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 9 | సంచిక : 9 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, జూన్, 26, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 9 | EDITOR : MERUGU CHANDRAMOHAN | THURSDAY, June,22,2025 | PAGES : 8 RS : 4 /- |


## రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

### - ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి-విద్యాశాఖపై సీయం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,జూన్ 25:**తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని%ా% సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న



విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.

## ఇండియా ఏడాదిలోపే మళ్లీ దాడి చేయవచ్చు.. పాక్ విపక్ష నేత హెచ్చరిక



**ఇస్లామాబాద్ జూన్ 25:** భారతదేశం మరోసారి పాకిస్థాన్‌పై దాడి చేయవచ్చని నేషనల్ అసెంబ్లీలో పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్‌ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఇటీవల ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ వెళ్తుండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా మిలటరీ సామర్థ్యంతో పోల్చుకుంటే పాక్ చాలా వెనకబడిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ నాయకత్వంపై విమర్శలు గుప్పించారు. రక్షణ సామర్థ్యాన్ని భారతదేశం విస్తరించుకుంటూ పోతోందని, ఇందువల్ల పాకిస్థాన్ జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడవచ్చని హెచ్చరించారు.భారతదేశం అధునాతన ఆయుధాలు, మందుగుండు సామగ్రిపై దూకుడుగా పెట్టుబడులు పెడుతూ దేశ రక్షణ సామర్థ్యాన్ని అసాధారణ స్థాయికి తీసుకువెళ్తోందని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేత ఒమర్ అయూబ్ అన్నారు. ఇదే వేగంతో వ్యవహరించడంలో పాకిస్థాన్ విఫలమవుతోందని, ఇందువల్ల వ్యూహాత్మక అసమతుల్యత కనిపిస్తోందని అన్నారు. భారతదేశ మోడ్రనైజేషన్ డ్రైవ్‌తో పోల్చినప్పుడు పాక్ ఎక్కడా కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇండియా తమ రక్షణ బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతోందని, మిలటరీ ప్రొక్యూర్‌మెంట్ వేగంగా సాగుతుండటం ఇస్లామాబాద్‌లోని పాలసీమేకర్లకు ఆందోళన కలిగిస్తోందని అయూబ్ అన్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందుల్లో పడటం, సరిహద్దు ప్రాంతీయ అస్థిరత నేపథ్యంలో ఈ ఆందోళనలను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం దేశ భద్రతా అవసరాలను పట్టించుకునే బదులు బుజ్జగింపు దౌత్యానికి పాల్పడుతోందని విమర్శించారు.

## ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

**న్యూఢిల్లీ,జూన్, 25:**కాంగ్రెస్ అధిష్టానంతో సీనియర్ నేత శశిథరూర్‌కు ఉన్న విభేదాలు ఇవాళ మరోసారి అధికారికంగా బయటపడ్డాయి. శశిథరూర్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేయగా.. కాసేపటికే థరూర్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు. కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన ఇంకా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఉన్నారు. మేము మాకు వచ్చిన భాషలో "దేశమే ముందు(మా తొలి ప్రాధాన్యం) అంటాం". భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ కోసం ఐక్యంగా నిలబడ్డాం. కానీ కొంతమంది "మోదీనే ముందు.. ఆ తర్వాతే దేశం అంటారు. అలాంటప్పుడు మేమేం చేయాలి?" అని నవ్వుతూ అన్నారాయన. మోదీని ప్రశంసించినందుకు థరూర్‌పై చర్యలు ఉంటాయా? అని ఎదురైన ప్రశ్నకు.. ఆ వ్యాఖ్యలకు పార్టీ దూరంగా ఉంటుందని, చర్యలు తీసుకునే ఉద్దేశమేదీ లేదని అన్నారు. అదే సమయంలో పార్టీ ఐక్యతే అధిష్టానానికి ముఖ్యం అని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు.. ఖర్గే ఈ వ్యాఖ్యలు చేసిన కాసేపటికే



తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తన ట్విటర్‌లో ఓ పోస్ట్ ఉంచారు. "ఎగరడానికి ఎవరి అనుమతి అక్కర్లేదు. రెక్కలు నీవి.. ఆకాశం ఎవరి సొంతం కాదు" అంటూ ఓ పోస్ట్‌ను ఉంచారాయన. దీంతో ఇది ఖర్గేకు సెటైరే అంటూ ఆయన కామెంట్ సెక్షన్‌లో చర్చ నడుస్తోంది. లేఖ దగ్గరి నుంచి శశిథరూర్‌కు, అధిష్టానం మధ్య గ్యాప్ మొదలైంది. థరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది.

## నా ఫోన్ కూడా ట్యాప్ అయి ఉండవచ్చు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



బీజేపీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నేడు బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్.. తన ఫోన్ కూడా ట్యాప్ చేయబడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2016-2020 మధ్య తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగి ఉండవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డిచిత్తశుద్ధితో ఉంటే ఈ విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని సవాలు విసిరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఈ అక్రమ ఫోన్ ట్యాపింగ్‌లో రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయని, ఇది జాతీయ భద్రతకు ముప్పు కలిగించే ఘటన అని మండిపడ్డారు.అరెస్టయిన పోలీసు అధికారుల వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవిపై లక్ష్మణ్ స్పందిస్తూ.. జూలై రెండో వారంలో కొత్త రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటిస్తారని, ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిని నియమిస్తారని, పార్టీలో పాత, కొత్త నాయకుల మధ్య ఎలాంటి భేదం ఉండదని తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని తెలిపిన ఎంపీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

## చట్టపరమైన చర్యలతోనే ముందుకు

### గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్


హైదరాబద్, జూన్ 25:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్యలతో ముందుకు సాగుతుందని రాష్టర్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇవాళ జలసౌధలో ఉన్నత నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్ల ప్రాజెక్టు చట్టవిరుద్ధమైనదని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని అన్నారు. ఈ ప్రాజెక్టును సవాల్ చేయడానికి, తెలంగాణ వాదన బలంగా వినిపించేందుకు చట్టపరమైన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నామని చెప్పారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఈ నెల 18వ తేదీనే అఖిలపక్ష పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా మరోసారి పీపీటీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకుగోదావరి -బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ తాజాగా వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తాజా పరిణామాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రులతో సంప్రదింపులు, చేస్తున్న పోరాటం వివరాలను ఈ పీపీటీలో వివరించనున్నారు. ముఖ్యంగా గత బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్ట్ కు ఎలా అంకురార్పణ జరిగిందో స్పష్టమైన డాక్యుమెంట్ల ఆధారాలు చూపడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రస్తుత చర్య వెనుక ఉన్న రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేసేలా ఈ పీపీటీ ఉండనందని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం,



సుందిళ్లపై ఎన్డీఎస్ఏ సిఫార్సుల అమల్లో ఆలస్యం తగదని కేంద్ర జలసంఘం మార్గదర్శకాల మేరకు మరమ్మతులు చేయాలని పనుల పురోగతి నివేదికలను వారానికోసారి అందించాలని అధికారులను ఆదేశించారు. సింగూర్ కెనాల్‌తో సహా ఇతర ప్రధాన పనుల స్థితిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టుపై ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో సహా అనేక ఏజెన్సీల నుండి ప్రతిపాదనలు కోరినట్లు అధికారులు మంత్రికి తెలియజేశారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు అదనపు మానవశక్తి నియమించాలని లైడార్ సర్వే నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలపై తక్షణ చర్య తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పదోన్నతులు, బదిలీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తామని మంత్రి అధికారులకు హామీ ఇచ్చారు.

### భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయి..


## శుభాంశు శుక్లా రోదసి యాత్రపై రాష్ట్రపతి



**న్యూఢిల్లీ,జూన్, 25:**భారతదేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం-4మిషన్‌లో భాగంగా బుధవారం రోదసిలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో సృష్టించారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రయోగం సక్సెస్‌పై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముస్పందించారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్రపతి అన్నారు. వారి ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. 'మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు కలిసి ప్రపంచం అంతా ఒకే కుటుంబమని నిరూపించారు.' అని రాష్ట్రపతి ప్రశంసించారు. నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రయోగం విజయవంతమైంది. ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో వ్యోమగాములు అక్కడి నుంచి మాట్లాడనున్నారు.

## బీహార్‌కు ఎస్ఎంఆర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్

**న్యూఢిల్లీ,జూన్, 25:**న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌లో భాగంగా బీహార్‌కు తొలిఅటామిక్ ప్లాంట్ మంజూరీ అయ్యింది. అణు ప్లాంట్ మంజూరీ అయిన ఆరు రాష్ట్రాల్లో బీహార్ ఒకటి. కేంద్రం ఆమోదం తర్వాత స్మాల్ మోడ్యులార్ రియాక్టర్(ఎస్ఎంఆర్) పవర్ ప్లాంట్‌ను ప్రకటించినట్లు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్ తెలిపారు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ ప్లాంట్‌పై ప్రకటన చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ బీహార్ ప్రభుత్వం న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను సెటప్ చేస్తే, దానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ఖట్టార్ తెలిపారు.ప్లాంట్ సైట్ ఏర్పాటు, ఏ స్థాయిలో ఆ ప్లాంట్ ఉండాలన్న దానిపై తుది రిపోర్టును త్వరలో వెల్లడించనున్నారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం కేంద్ర బడ్జెట్‌లో ఈసారి న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌కు 20 వేల కోట్లు కేటాయించారు. ఎనర్జీ సెక్యూర్టీని కల్పించాలన్న ఉద్దేశంతో ప్రతి రాష్ట్రంలో అణు విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.కొత్త జనరేషన్ న్యూక్లియర్ టెక్నాలజీతో ఎస్ఎంఆర్ ప్లాంట్లను



ఏర్పాటు చేయనున్నారు. తక్కువ ఖర్చుతో అనువైన రీతిలో ఆ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారని నిపుణులు చెప్పారు. చిన్న గ్రిడ్స్‌లో వీటిని అమర్చుతారని, అడ్వాన్స్‌డ్ డిజైన్ వల్ల ఇవి సురక్షితమైనవిగా భావిస్తున్నారు.

## తెలంగాణ విజన్‌కు సంపూర్ణ సహకారం అందిస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ

**హైదరాబాద్,జూన్ 25:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు.కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ



జరిగింది.ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు.తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

# కీసర 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ


## నూతన ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్



**కీసర, జూన్ 25 : (తెలంగాణ దిశ) :**కీసర ప్రభుత్వ హాస్పిటల్ పరిధిలోని 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా నూతన ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ ఆవరణలో ఉన్న 108 వాహన సిబ్బంది పని తీరును పరిశీలించారు. అత్యవసర సమయంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు, వాటి పనితీరును గూర్చి 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర మందుల స్టాక్ రికార్డును పరిశీలించారు. క్షత-గాత్రులతోపాటు రోగాలకు వైద్యం అందిస్తున్నా వైద్య పరికరాలను పరీక్షించి పరికరాల పనితీరును తెలుసుకున్నారు. కీసర 108 అంబులెన్స్ లో అన్ని రకాల వైద్య పరికరాలతోపాటు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మేనేజర్ తెలిపారు. కీసర 108 సిబ్బంది పనితీరు బాగుందని ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న డెలివరీ మహిళలకు అంబులెన్స్ లోనే ప్రసవం చేయటం తోపాటు క్షత-గాత్రులకు సరైన సమయంలో చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈఏంటి చిత్రం రవి, పైలట్ రాంబాబును అభినందించారు.

# నేటి నుంచి ఆషాఢ మాసం బోనాలు


## - వచ్చే నెల 21 వరకు జాతర ఉత్సవాలు- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం



**హైదరాబాద్,జూన్ 25:**జూన్ 26న గోల్కొండ అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఈసారి ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సప్తమాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగం గా గోల్కొండ ఆ మ్మవారికి మొదటి బోనం సమర్పించనున్నారు.ఆషాఢ మాసం బోనాల జాతరఉత్సవాలు గురువారం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారంభమవుతున్నాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబ స్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూ హిక ఘటాల ఊరేగింపు, తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.ఉత్సవాల్లో భాగంగా సప్త మాతృకల- సప్త బంగారు బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహ కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది. కాగా.. ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా.. కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమి తమవుతోంది.

## విద్యుత్ షాక్ తో మహిళా రైతుతో పాటు నాలుగు పశువులు మృతి

ములుగు జిల్లా వాజేడు మండలం చేరుకూరు మోతుకులగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో మహిళా రైతుతో పాటు నాలుగు పశువులు మృతి చెందాయి. వృద్ధ రైతు దంపతులు సొంత పంట పొలంలో చెట్లు, కమ్మలు తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చెట్టు నరుకుతుండగా చెట్టుకొమ్మ విద్యుత్ తీగలపై పడింది. బరువు ఎక్కువగా ఉండడంతో విద్యుత్ తీగలు తెగి కిందపడ్డాయి.ఈ సమయంలో విద్యుత్ తీగల మీద ఉన్న చెట్టు కొమ్మ తొలగిస్తున్న బండి రాజమ్మ అనే వృద్ధ మహిళ రైతు విద్యుత్ షాక్ కి గురైంది. రెప్పపాటులోనే ఆమె మృతిచెందింది. ఇదే సమయంలో మేత కోసం వచ్చిన పశువులు తెగి పడిన విద్యుత్ తీగలను తగిలి నాలుగు పశువులు అక్కడికి అక్కడే మృతి చెందాయి. మహిళా రైతు మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ప్రియాంక బుధవారం రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. (హైదరాబాద్, తెలంగాణ దిశ)

# సరస్వతి శిశు మందిర్ లో గ్రంథాలయం ప్రారంభం






**కుషాయిగూడ, జూన్ 25, (తెలంగాణ దిశ) :**శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ నందు నూతన నందనంపాటి గ్రంథాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్మాణ దాతలు నందనంపాటి చిన్న వీరాంజనేయులు, సీతారామాంజనేయులు, హనుమాన్ గవారి కుటుంబ సభ్యులు, కుషాయిగూడ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి చక్రపాణి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన గ్రంథాలయం ప్రారంభించారు. ఈ గ్రంథాలయం పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక కుషాయిగూడ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని నందనంపాటి కుటుంబ సభ్యులు ప్రకటించారు. సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుషాయిగూడ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే ఈ గ్రంథాలయం నిర్మించిన దాతలు నందనంపాటి కుటుంబ సభ్యులను ప్రశంసించారు. అలాగే శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యంకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నందనంపాటి వీరాంజనేయులు, సీతారామాంజనేయులు, హనుమాన్ కుటుంబ సభ్యులు, కుషాయిగూడ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి చక్రపాణి అసోసియేషన్ సభ్యులు, పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ నాగ మోహన్, కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, సభ్యులు సత్యనారాయణ, గురు నాథ్ రెడ్డి, వినోద్ కుమార్, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీమతి రాధిక, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రీడా పాఠశాలల్లో జిల్లా స్థాయి ఎంపికలు



**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 25, (తెలంగాణ దిశ) :** జిల్లాలో మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలకు బుధవారం జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన క్రీడల అధికారి జివి. గోపాల్‌రావు తెలిపారు. ఈ జిల్లా స్థాయిలో పాల్గొన్న 55 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్టర్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడిసన్ బాల్ త్రో, 800 మీటర్ పరుగు పట్టికల్ జంప్, 9.6%ఇ%10 మీటర్ల షటిల్ పరుగు, మెడికల్ టెస్ట్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో అర్హత పొందిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు జూలై 3, 4 తేదీల్లో పంపిస్తామని ఆయన తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

# చిన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలి

## ఐ అండ్ పిఆర్ కమీషనర్ ప్రియాంకకు టిఎస్ జెయు వినతి



**హైదరాబాద్, జూన్ 25, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# ఐఏఎస్ అరవింద్ కుమార్ కు ఏసీబీ నోటీసులు..

## కేటీఆర్‌కు బిగ్ షాక్ తప్పదా?





**హైదరాబాద్,జూన్ 25:**ఫార్ములా -ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో ఏ2గా ఉన్న అప్పటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. జులై 1న విచారణకు రావాలని ఆదేశించింది. కాగా ప్రస్తుతం అరవింద్ కుమార్ విదేశాల్లో ఉన్నారు. ఈ నెలాఖరు వరకు ఆయన తిరిగి తెలంగాణకు వస్తున్నట్లు సమాచారం. కాగా ఈ కేసులో గత జనవరిలోనే ఏసీబీ, ఆ తర్వాత ఈడీ విచారించింది. ఈ క్రమంలో ఐదు నెలల సుదీర్ఘ విరామం తర్వాత జూన్ 16న కేటీఆర్ ను ఏసీబీ మరోసారి విచారించింది. కాగా ప్రస్తుతం అరవింద్ కుమార్ విదేశాల్లో ఉన్నారు. ఈ నెలాఖరు వరకు ఆయన తిరిగి తెలంగాణకు వస్తున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో ఈ నోటీసులు వెలువడటం ఆసక్తిగా మారింది.గతంలో అరవింద్ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా గత వారం కేటీఆర్‌ను ఏసీబీ విచారించింది. బిజినెస్ రూల్స్, అగ్రిమెంట్లు, స్పాన్సర్లు, ఆర్థిక శాఖ అనుమతులు ఇలా వివిధ అంశాలపై కేటీఆర్ నుంచి కీలక సమాచారం రాబట్టిన దర్యాప్తు అధికారులు ఈసారి కేటీఆర్ చెప్పిన సమాధానాల ఆధారంగా అరవింద్ కు ప్రశ్నించబోతున్నట్లు తెలుస్తోంది. అవసరం మేరకు కేటీఆర్, అరవింద్ ను ఉమ్మడిగా విచారించే అవకాశాలు సైతం ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ కేసులో ఏం జరగబోతున్నది అనేది ఆసక్తి రేపుతున్నది. అయితే ఈ ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణ వ్యవహారం, ఒప్పందాలు అన్ని తానై కేటీఆర్ వ్యవహరించారని గతంలో అరవింద్ కుమార్ స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సారి దర్యాప్తులో ఆయన చెప్పబోయే విషయాల ఆధారంగా కేటీఆర్ అరెస్టు ఏదైనా ఉండబోతున్నదా అనేది సస్పెన్స్ గా మారింది.


# ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తాం..

## ట్రంప్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్, జూన్ 25:** ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తే మళ్లీ దాడులకు పాల్పడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్‌లో యురేనియం శుద్ధి చేయొద్దని, దీనిని సుసంపన్నం చేయాలని భావిస్తే దానిని జరగనివ్వబోమని స్పష్టం చేశారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఇరాన్ అణు బాంబులను తయారు చేయాలనుకోవడం లేదని భావిస్తున్నట్టు తెలిపారు. ఇరాన్ పై అమెరికా దాడి యుద్ధాన్ని ముగించిందని, తద్వారా ఇరాన్ అణు ప్రోగ్రామ్ దశాబ్దాల వెనుకకు నెట్టివేయబడిందని తెలిపారు. మూడు కీలక అణు కేంద్రాలపై చేసిన దాడులతో టెహ్రాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పారు. అమెరికా దాడులకు ముందు ఇరాన్ అణు కేంద్రాల నుంచి 400 కిలోగ్రాముల యురేనియం తొలగించబడిం దని వెలువడిన నివేదికలపై ట్రంప్ స్పందిస్తూ.. ఆ కథనాలన్నీ నకిలీవని కొట్టి పారేశారు. ఇరాన్ అణు బాంబులను తయారు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. కాగా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరిగిన యుద్ధం ఇరు పక్షాలు సీజ్ ఫైర్ కు అంగీకరించడంతో దాడులు ఆగిపోయిన తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మరోసారి ట్రంప్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.

# జులై 3 నుంచి అమర్ నాథ్ యాత్ర..



**న్యూఢిల్లీ,జూన్, 25:**జులై 3 నుంచి ప్రారంభం కానున్న అమర్ నాథ్ యాత్రకు మల్టీ లేయర్ (బహుళ అంచెల భద్రత) కల్పించనున్నట్లు కశ్మీర్ పోలీస్ చీఫ్ వికే. బిర్డి తెలిపారు. ఈ సంవత్సరం అమర్‌నాథ్ యాత్రకు జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు అన్ని ఏర్పాట్లు చేశాయి. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సారి యాత్రను సురక్షితంగా సజావుగా చేయడానికి బహుళ అంచెల భద్రతా ఏర్పాట్లు చేశామని కశ్మీర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనంత్‌నాగ్ లో విలేకరులతో చెప్పారు. నున్వాన్ బేస్ క్యాంప్ నుంచి పహల్గాం వరకు ఉండే ప్రాంతాన్ని కశ్మీర్ పోలీస్ చీఫ్ బిర్డి సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. 38 రోజుల తీర్థయాత్రకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను జోనల్‌తో సహా వివిధ స్థాయిలుగా విభజించామని యాత్రకు ముందు బుధవారం భద్రతా కసరత్తులు జరిగాయని ఐజీపీ తెలిపారు. ఏదైనా అత్యవసర సమయంలో అప్రమత్తత, సంసిద్ధతను మెరుగుపరచడం లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యాత్ర మార్గాల్లోని శిబిరాలు, రోడ్లు అంతర్గత విభాగాలు వంటి ప్రతి ప్రదేశంలో క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. భద్రతా దళాలు అప్రమత్తంగా ఉంటూనే ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. యాత్రకు స్థానిక మద్దతు గురించి అడిగినప్పుడు, స్థానిక ప్రజల మద్దతు లేకుండా యాత్ర ఉండదన్నారు. స్థానికుల సహాయం, మద్దతు కారణంగా ఈ యాత్ర విజయవంతం అవుతుందన్నారు. ఈసారి కూడా యాత్రికులను స్వాగతించడానికి వారికి సాధ్యమైన సహాయం అందించడానికి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని ఐజీపీ అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సారి యాత్రను సురక్షితంగా సజావుగా చేయడానికి బహుళ అంచెల భద్రతా ఏర్పాట్లు చేశామని కశ్మీర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనంత్‌నాగ్ లో విలేకరులతో చెప్పారు. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గామ్, అనంత్‌నాగ్ ఖాజిగుండ్, శ్రీనగర్‌లోని పంథా చౌక్, ఉత్తర కశ్మీర్‌లోని బందిపోరా జిల్లాలోని సుంబల్ లలో భద్రతా దళాలు డ్రిల్స్ నిర్వహించాయి.

# వచ్చే ఏడాది నుంచి

## రెండుసార్లు సీబీఎస్ఈ పది పరీక్షలు



**న్యూఢిల్లీ,జూన్, 25:**సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏడాదిలో రెండుసార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు నిర్ణయంతో సీబీఎస్ఈ విధానంలో 10వ తరగతి చదివే విద్యార్థులు వచ్చే ఏడాది అంటే 2026 నుంచి బోర్డు పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు రాయాల్సి ఉంటుంది. ఇందులో తొలి దఫా పరీక్షలు ఫిబ్రవరిలో రెండో విడత పరీక్షలు మేలో జరుగుతాయి. తొలి విడత పదో తరగతి పరీక్షలను బోర్డు తప్పనిసరి చేసింది. రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. రెండు దశలకు సంబంధించిన ఫలితాలు వరుసగా ఏప్రిల్, జూన్‌లో ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి.ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి. రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఓజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. %–% ఇదీ ట్రంప్ విధానం. ట్రంప్ ఎత్తుగడల లక్ష్యం ఏమిటి? ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి? 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు. 'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది.


## వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో
# అమావాస్య అన్న ప్రసాద వితరణ




**కుషాయిగూడ, జూన్ 25, (తెలంగాణ దిశ) :**వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ కూడలి లో సాయిబాబా మందిరం ప్రతి అమావాస్య నాడు నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మలకు పెన్షన్ కింద ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. తొలుత శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా, కార్య నిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్త, చందా సంతోష్ గుప్త, కార్యవర్గ సభ్యులు ఉప్పల ఆంజనేయులు గుప్తా, సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఎనిశెట్టి రమేష్ గుప్త, రాయల శ్రవణ్ గుప్తా, అర్థం శ్రీనివాస్ గుప్త, కండె శివ గుప్త, బెలిదే బాగువాన్ గుప్త, పెద్ది నవీన్ గుప్త, నీలా శివకుమార్ గుప్త, కొకలా కృష్ణమూర్తి గుప్త, గట్టు బాలకృష్ణ గుప్త, బచ్చు లక్ష్మి నారాయణ గుప్త, పసునూరి వెంకటేశం గుప్తా, రాజురి జెగదీష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆదర్శవంతమైన క్రీడా పాలసీ

### - స్పోర్ట్స్ పాలసీ ఆమోదించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు
### -క్రీడా మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

హైదరాబాద్, జూన్ 25, (తెలంగాణ దిశ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా విధానాన్ని ఆమోదించినందుకు యావత్తు తెలంగాణ క్రీడా కారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. బుధవారం సచివాలయంలో మక్తల్ నియోజకవర్గం, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి విచ్చేసిన వివిధ గ్రామీణ క్రీడా సంఘాల ప్రతినిధులతో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసారు. గ్రామీణ క్రీడాకారుల దృష్టిలో పెట్టుకొని పాలసీని రూపొందించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు, క్రీడాకారుల తరఫున హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడమే కాకుండా పతకాలు సాధించే విధంగా విధానం రూపొందించబడడం హర్షనీయమని అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన క్రీడా విధానాన్ని రూపొందించి ఆమోదించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి యావత్తు తెలంగాణ క్రీడా సమాజం ధన్యవాదాలు తెలియజేస్తుందని ఆయన అన్నారు. సీఎం కప్ తరహా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కల్పిస్తామని క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

# బీసీ కులాలను తిరిగి తెలంగాణ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తా



**కుత్బుల్లాపూర్, జూన్ 25, (తెలంగాణ దిశ) :** బీసీ జాబితాలో నుంచి తొలగించిన బీసీ కులాలను తిరిగి జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం బీసి కులాల అసోసియేషన్ సభ్యులు షాపూర్ నగర్ లో ఆయనను కలిసి తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసి జాబితా నుండి తొలగించిన 26o1 ఉప కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చేందుకు సహకరించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బీసీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని ఆ ఉప కులాల అసోసియేషన్ సభ్యులు ఆయనను కోరారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు కూడ ఈ సమావేశం లో పాల్గొని బీసీ కులాలను తిరిగి చేర్చేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీసీ కులాలను తొలగించి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. దీంతో గత 11కు సంవత్సరాలుగా విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో అన్యాయం జరిగిందన్నారు. తిరిగి బీసీ కులాలను జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 7 లక్షల విలువ గల ఎల్ఓసిల అందజేత




**కుత్బుల్లాపూర్, జూన్ 25, (తెలంగాణ దిశ) :**అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నియోజకవర్గ పరిధిలోని పలువురికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 7.00 లక్షల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఇందులో భాగంగా గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన జి. తిరుపతి రావుకి రూ. 3 లక్షలు, సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన సి. దేవి చరణ్ రూ. 2 లక్షలు, కుత్బుల్లాపూర్ డివిజన్ జి. సంతోషి రూ. 2 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సహకారంతో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్ఓసి సదుపాయాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నార్లకంటి శ్యామ్, లక్ష్మణ్, కుంట వేణు, విజయ్ హరీష్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, జూన్ 25, (తెలంగాణ దిశ) :** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐ జి కాలనీ, విద్యా మారుతి నగర్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుమారుడి గుండె ఆపరేషన్ కు రూ. 73,500 ఆర్థిక సహాయం




**కుషాయిగూడ, జూన్ 25, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎస్ఎన్. కైసర్ రెండవ కుమారుడు హసన్ సాహెబ్(10)కి గుండెలో రంధ్రం ఉండడంతో ఆపరేషన్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన పోలీసులు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. దీంతో స్పందించిన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డితో పాటు సబ్ ఇన్ స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి అతనికి ఆపరేషన్ చేయించడానికి పోలీస్ స్టేషన్ తరపున రూ. 73,500 ఆర్థిక సహాయాన్ని బుధవారం ఇన్ స్పెక్టర్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**కుత్బుల్లాపూర్, జూన్ 25, (తెలంగాణ దిశ) :** నిజాంపేట్ ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి మండలం ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్య వైశ్య మహాసభ మేడ్చల్ అదనపు ప్రధాన కార్యదర్శి కుంచకూరి, చెన్నకేశవరావు గుప్తాతో పాటు దాతలు వారి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులతో కలిసి చెన్న కేశవ జయంత్ ఫర్నిచర్ షాప్ ఎదుట 14వ నెల ఈ అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. వందలాది మంది అమావాస్య అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సహకరిస్తా



**కుత్బుల్లాపూర్, జూన్ 25, (తెలంగాణ దిశ) :**మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. బుధవారం మున్నూరు కాపు సంఘం నేతలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధి రాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ – సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పాల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సీహెచ్. శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధనోళ్ల మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్ 25, (తెలంగాణ దిశ) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాజులరామారం డివిజన్ కు చెందిన సిద్ధనోళ్ల సంజీవరెడ్డి కుమారుడు సిద్ధనోళ్ల మల్లారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం మల్లారెడ్డి ని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సిద్దనోళ్ల సంజీవ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ రంగా రావు, 126 డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడివడిగా వార్షిక మరమ్మతులు

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో వారం రోజుల్లో ఉత్పత్తి పునరుద్ధరణ



గంగాధర:ఏపీ, తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల్లోని రైతాంగానికి యూరియా కొరత నివారణలో కీలకపాత్ర పోషిస్తున్న రామగుండం ఎరువుల కర్మాగారంలో వార్షిక మరమ్మతులు చురుగ్గా సాగుతున్నాయి. వారం రోజుల్లో యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలనే ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు. సాధారణంగా ఏటా నవంబరులో కర్మాగారంలో ఉత్పత్తి నిలిపివేసి అవసరమైన విభాగాల్లో మరమ్మతులు చేపడుతారు. రానున్న ఏడాదికాలంపాటు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటారు. ఈసారి నెల ముందుగానే మరమ్మతులు మొదలు పెట్టారు. వార్షిక మరమ్మతుల ప్రణాళిక ప్రకారం ఈ నెల 23న కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. 26న యూరియా ఉత్పత్తి ప్రారంభం కానుంది. దీనికి అనుగుణంగా యూరియాను తరలించేందుకు రైల్వే వ్యాగన్ల షెడ్యూలు సైతం రూపొందించారు. కేవలం 15 రోజుల్లోనే వార్షిక మరమ్మతులు పూర్తిచేసి కర్మాగారాన్ని ఉత్పత్తి దశలోకి ప్రవేశపెట్టేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి 6 నెలలు లక్ష్యానికి చేరువలో యూరియా ఉత్పత్తి కొనసాగగా.. సుమారుగా రూ.320 కోట్ల లాభాలను ఆర్జించినట్లుగా భావిస్తున్నారు. రామగుండం వార్షిక ఉత్పత్తి లక్ష్యం12.7 లక్షల మెట్రిక్ టన్నులు కాగా.. రానున్న ఆరు నెలల్లో ఇంకా 6.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావాల్సి ఉంది. వరుసగా మూడేళ్లు లాభాలను ఆర్జించినట్లయితే సామాజిక బాధ్యతగా ప్రభావిత, పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆర్ఎఫ్‌సీఎల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గత రెండేళ్లు లాభాలు ఆర్జించిన ఎరువులకర్మాగారం ఈ ఆర్థిక సంవత్సరం సైతం లాభాల బాటలో పయనిస్తుండటంతో.. 2025–26 నుంచి సీఎస్సార్ నిధులతో ఈ ప్రాంతాభివృద్ధికి చర్యలు తీసుకోనుంది. ఈఆర్థిక సంవత్సరంలో గడిచినఆరు నెలల్లో 6.17 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఎరువుల కర్మాగారం లక్ష్యానికి చేరువలో నిలిచింది. మొదటి త్రైమాసికం(ఏప్రిల్, మే, జూన్)లో రూ.168 కోట్ల లాభాలు గడించినట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. రెండో త్రైమాసికం (జులై, ఆగస్టు, సెప్టెంబర్)లో లాభాలను అధికారికంగా ప్రకటించకపో యినా.. సుమారు రూ.150 కోట్ల లాభాలు వచ్చినట్లు భావిస్తున్నారు.

# నిర్వహణ లోపం.. నీరే గరళం

## ట్యాంకులు శుభ్రపరచక కలుషితం వ్యాధులు ప్రబలుతున్నా చర్యలు కరవు



పెద్దపల్లి :నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలనే నిబంధనలున్నా జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. పాత పథకాలు 352 ఉండగా మిషన్ భగీరథలో మరో 354 నిర్మించి సరఫరా చేస్తున్నారు. బ్లీచింగ్‌పౌడర్‌తో ట్యాంకులను శుభ్రం చేయాల్సి ఉండగా మొక్కుబడి తంతు కొనసాగిస్తున్నారు. ట్యాంకులకు పగుళ్లు ఏర్పడి లీకవుతున్నాయి. చాలా చోట్ల వాసన వస్తున్న నీటిని జనం తాగడం లేదు. మొత్తం 265 పంచాయతీల్లో 1,100 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. చెత్త తొలగింపు, మురుగుకాలువల శుభ్రతకే వీరు పరిమితమవుతున్నారు. రెండు నుంచి నాలుగు ట్యాంకులున్న పెద్ద పంచాయతీల్లో ఇబ్బందులు అధికంగా ఉంటున్నాయి. పంచాయతీలకు నెలల తరబడి నిధుల విడుదల లేక బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ట్యాంకు అడుగు భాగంలో బురద మండలకేంద్రంలో అయిదు బావులు, నాలుగు ట్యాంకులున్నాయి. మిషన్ భగీరథ జలాలు అందని బీసీ, ఎస్టీ కాలనీలకు ఊరకుంట చెరువు పక్కనున్న ట్యాంకు, బావి ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ట్యాంకును చేస్తున్నారని బీసీ కాలనీవాసులు తెలిపారు. ట్యాంకు పల్లపు ప్రాంతంలో ఉండటంతో ఎప్పుడూ నీరు నిలిచే ఉంటోంది. అందులో పందులు పొర్లుతూ అపరిశుభ్రత నెలకొంది. పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా విషయమై బ్లీచింగ్, క్లోరినేషన్, ట్యాంకుల శుద్ధి, బల్క్ వాటర్ సప్లై, లీకేజీలు, ఫిర్యాదులు, కొత్త కనెక్షన్ల పేరిట ఏడు రిజిస్టర్లు నిర్వహిస్తున్నారు. ట్యాంకును ప్రతి నెలా 1, 13, 21 తేదీల్లో శుద్ధి చేయిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి రవికిరణ్ తెలిపారు. పెద్దపల్లి పురపాలికలో 9 ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. 45 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేస్తున్నట్లు చెబుతున్నా బోర్డులపై తేదీలు రాయడం లేదు. స్థానికంగా నీటి పరీక్షలు నిర్వహించడం లేదు. కేవలం ముర్మూర్‌లోని భగీరథ పంపింగ్ కేంద్రంలో మాత్రమే నిర్వహిస్తున్నారు. కుళాయి నుంచి సరఫరా ప్రారంభమైన కొద్దిసేపటివరకు నీరు మురికిగా వస్తోంది. పట్టణంలోని పైపులైను లీకేజీలు లేని వీధులు లేకపోవడం గమనార్హం.

# మోసం కొండంత.. వసూలు గోరంత!

# సవాలుగా జీఎస్టీ అక్రమాల కేసు





కరీంనగర్: జగిత్యాల కేంద్రంగా జరిగిన జీఎస్టీ మోసం కథ ఎటూ తేలడం లేదు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోని ఐటీసీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) రూపంలో జరిగిన అక్రమ బాగోతం తాలూకు విచారణ ఇంకా నడుస్తూనే ఉంది. సుమారు 9 నెలల కిందట జగిత్యాలకు చెందిన జీఎస్టీ ప్రాక్టీషనర్ తప్పుడు ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపుగా రూ.288 కోట్ల ఆర్థిక మోసానికి పాల్పడ్డారని అధికారులు గుర్తించారు. కాగితాలపైనే సృష్టించిన పలు బోగస్ కంపెనీలకు ఆ సొమ్మును బదలాయించారు. ఈ అడ్డగోలు వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన వాణిజ్య పన్నుల అధికారులు మొదట విస్తుపోయారు. తీరిగ్గా తేరుకుని బాధ్యుడిగా గుర్తించిన వ్యక్తి కార్యాలయంలో సోదాలు చేపట్టారు. పలు పత్రాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసి అరెస్ట్ చేయించారు. తరువాత ఈ విచారణను హైదరాబాద్ నుంచి వచ్చిన వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టారు. తమ సంస్థలను మూసివేయమని జీఎస్టీ ప్రాక్టిషనర్ వద్దకు వచ్చిన కొందరు వ్యాపారుల ఆధార్ కార్డులను ఉపయోగించి ఆన్‌లైన్‌లో ఈ కుంభకోణానికి తెరతీసినట్లు విచారణలో గుర్తించారు. ఇలా 32 బోగస్ కంపెనీలను ఏర్పాటు చేసి సిమెంట్, ఐరన్ వ్యాపారాలు చేస్తున్నట్లు కాగితాల్లోనే నమ్మించాడు. ఆ బోగస్ సంస్థలకు ఇన్‌ఫుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో జమ అయిన మొత్తం డబ్బులను 302 మంది వ్యాపారులకు బదిలీ అయినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. తెలంగాణలోని పలు ప్రాంతాలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన సంస్థలకు ఈ నగదు వెళ్లినట్లు గమనించారు. ఇందులో పెద్దమొత్తంలో ఒక సంస్థకు రూ.120 కోట్లు బదలాయింపు జరిగిన తీరు తెలుసుకుని అధికారులు నివ్వెరపోయారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఈ అక్రమంలో భాగమైన బాధ్యుడిని గుర్తించి పట్టుకున్నప్పటికీ.. పక్కదారి పట్టిన సొమ్మును తిరిగి వసూలు చేయడం అధికారులకు తలకు మించిన భారంగానే మారింది. ఇప్పటి వరకు గుర్తించిన పలువురు వ్యాపారులు, సంస్థల నుంచి రూ.13 కోట్లకుపైగా డబ్బును రాబట్టినట్లు తెలిసింది. మొత్తం మోసంలో ఇప్పటివరకు రికవరీ అయింది కేవలం 5 శాతమే. మూడు నెలల కిందటి వరకు రూ.11 కోట్లు రాగా.. ఇటీవల ఈ మొత్తం రూ.13 కోట్లను దాటినట్లు సమాచారం. జగిత్యాల కేంద్రంగా జరిగిన ఈ భారీ మోసాన్ని అప్పట్లో సవాలుగా తీసుకున్న అధికారులు కాలక్రమేణా ఇతర పనుల్లో తీరిక లేకుండా పోవడంతో విచారణలో దూకుడు ప్రదర్శించడం లేదన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పోలీసులు, వాణిజ్య పన్నుల అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే ఇంకా ఇందులో భాగమైన వారెవరనేది బాహ్య ప్రపంచానికి తెలిసే అవకాశముంది.
పైగా రాష్ట్రంలోనే బోగస్ సంస్థలు ఏర్పాటు చేసి సొమ్మును బదలాయించినట్లు గుర్తించిన అధికారులు అందులో కొందరికి సర్‌ఛార్జ్ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది. తరువాత రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టాన్ని ఉపయోగించి పోయిన నగదును తిరిగి చేజిక్కించుకునే విషయమై కసరత్తు చేసింది. పూర్తిస్థాయిలో మోసపోయిన సొమ్మును వసూలు చేయడం కష్టసాధ్యంగా ఆ శాఖ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయమై వాణిజ్య పన్నుల శాఖ కరీంనగర్ డివిజన్ జాయింట్ కమిషనర్ రవికుమార్‌ను సంప్రదించగా రికవరీ ఎంత చేశారనేది ఈ కేసుని పర్యవేక్షిస్తున్న హైదరాబాద్‌లోని అధికారులకే తెలుస్తుందన్నారు.

# రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో జాప్యం



మెట్‌పల్లి : గూడు లేని పేదలకు సౌకర్యవంతమైన సొంతిళ్లు ఉండాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల పథకం తీసుకొచ్చింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయి ఏళ్లు గడుస్తున్నా వారి సంఖ్యకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాల్లో ముందడుగు పడకపోవడంతో అర్హులకు నిరాశే ఎదురవుతోంది. ఇళ్లు పొందేందుకు అన్ని అర్హతలున్నా నిరీక్షణ తప్పడం లేదని పేదలు వాపోతున్నారు. జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి పురపాలికలతో పాటు మండలాల నుంచి రెండు పడక గదుల ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించి చాలా చోట్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. తొలి విడతలో ఒక్కో ఇంటి నిర్మాణానికి సుమారు రూ.6.29 లక్షలు ఖర్చు చేయగా, రెండో విడతలో మాత్రం రూ.5.04 లక్షలు కేటాయించారు. జిల్లాకు మొత్తం 8,225 ఇళ్లు మంజూరవగా, 5,731 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 2,434 ఇళ్ల పనులు మొదలు కాలేదని తెలుస్తోంది. కాగా కొన్ని చోట్ల నిర్మాణాలు ప్రారంభించినా మధ్యలోనే నిలిచిపోయాయి. నిర్మాణ వ్యయం పెరగడం, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో చాలా చోట్ల గుత్తేదారులు పనులను మధ్యలోనే వదిలేశారు. 305 ఇళ్లు ప్రగతిలో ఉండగా, అవి ఎప్పటికీ పూర్తవుతాయోనన్నది ప్రశ్నార్థకంగా మారింది.
జిల్లాలో కొన్నిచోట్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించాల్సి ఉంది. అర్హులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించడంలో తాత్సారం జరుగుతోంది. కొన్నిచోట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా సరిపడా ఇళ్లు నిర్మించక, పూర్తికాక ఎదురు చూపులు చూడాల్సి వస్తే, మరికొన్ని
చోట్ల ఇళ్లు పూర్తయినా అర్హుల ఎంపికలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 5,731 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా 4,653 మందికి కేటాయించా రు. ఇంకా మిగతా 1,078 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# గుంటూరు కేంద్రంగా నకిలీ పురుగు మందులు



దామరచర్ల : ఏపీలోని గుంటూరు కేంద్రంగా పేరొందిన కంపెనీల పేరుతో తెలంగాణలో నకిలీ పురుగు మందుల సరఫరా జరుగుతున్నట్లు వ్యవసాయాధికారుల విచారణలో వెల్లడైంది. మిర్యాలగూడతో పాటు దామరచర్ల, అడవిదేవులపల్లి తదితర మండలాల పరిధిలో బ్రాండెడ్ కంపెనీ పేరుతో నకిలీవి రైతులకు విక్రయిస్తున్నారు.
దీనిపై ప్రముఖ సంస్థ కంపెనీ ప్రతినిధులు రెండ్రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో మొదట మిర్యాలగూడలోని ఓఫర్టిలైజర్స్, సీడ్స్ దుకాణంలో తనిఖీచేయగా ప్రముఖ కంపెనీపేరుతో గలనకిలీ పురుగు మందులు ఉన్నట్లు గుర్తించారు. రూ.52, 900 విలువైన 11కిలోల బరువుగల 23సాచెట్లను స్వాధీనం చేసుకున్నారు. దుకాణదా రుడిని ప్రశ్నించగా.. ఓవ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరించి డీలర్ నుంచి సరకు తమకు అందినట్లు తెలిపారు. సమాచారం ప్రకారం మండలంలోని వీర్లపాలెంలోని ఆగ్రోస్‌రైతు సేవా కేంద్రాన్ని అధికారులు తనిఖీ చేయగా అక్కడా నకిలీవి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుంటూరు నుంచి ధనావత్ రమేష్ ఈ ప్రాంతంలోని పలు దుకాణాలకు నకిలీ మందులు సరఫరా చేస్తున్నట్లు ఓ దుకాణ యజమాని వివరించారు. డీఏవో మాట్లాడుతూ..
నకిలీవి విక్రయిస్తున్న దుకాణదారుల అనుమతులను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటిపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంపెనీలకు సంబంధించిన ఇన్వాయిస్‌లను రైతులకు చూపించాలని, కొ నుగోలు బిల్లులు అందించాలని ఆదేశించారు

# చెన్నాపురం-గోరుకొండ మధ్యలో పేలిన మందుపాతర



చర్ల : చర్ల మండలంలోని చెన్నాపురం–గోరుకొండ మధ్యలో పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు డైరెక్షన్ మైన్(మందుపాతర)ను పేల్చారు. ఈ ఘటనలో స్పెషల్ పార్టీకి చెందిన ఓ పోలీసుకు స్వల్ప గాయాలయ్యాయి. సీఐ రాజువర్మ నేతృత్వంలోని పోలీసు బృందం చర్ల మండలంచెన్నాపురం బేస్ క్యాంపునకు వెళ్లి వెనుదిరిగారు.
ఈక్రమంలో గోరుకొండకు సుమారు కి.మీ. పరిధిలోని అటవీ మార్గంలో మలుపు వద్ద అంబుష్ వేసిన మావోయిస్టులు ఒక్కసారిగా రహదారి పక్కన పెట్టిన డైరెక్షన్ మైన్‌ను పేల్చారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనలో స్పెషల్ పార్టీ పోలీసుకు స్వల్పగాయాలయ్యాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.
ఈఘటనపై కేసు నమోదు చేసిదర్యాప్తు జరుపుతున్నామని సీఐ రాజువర్మ తెలిపారు. కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన మనోహర్, విజ యలక్ష్మి, సురేష్, వేణు, సునీత, భద్రాచలానికి చెందిన నాగసుధీర్, సారపాకకు చెందిన రామకృష్ణ, మరిపెడబంగ్లాకు చెందిన విజయ్‌కుమార్, మహబూబాబాద్‌కు చెందిన రమేష్‌పై కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కర్నూలుకు చెందిన వెంకన్న వద్ద వీరంతా మసాలాలు కొనుగోలు చేశారు. రూ.26,31,760 చెల్లించినట్లు నకిలీ బ్యాంకు చలాన్లు పంపి మోసగించారు. బాధితుడు ఈనెల 7న కర్నూలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# 3 రోజులు... 15 బెదిరింపు కాల్స్!


ముంబై: బాంబు పెట్టాం.. పేల్చిపారేస్తాం.. దమ్ముంటే కాపాడుకోండి..! అంటూ ఒక అజ్ఞాతవాసి నుంచి బెదిరింపు స్వరం. తీరాచూస్తే అంతా తూచ్. ఇదీ వరస. ఇంటర్నేషనల్, డొమెస్టిక్ ఫ్లైట్లన్న తేడా లేదు. ఉత్తుత్తి బెదిరింపులతో వేలాదిమంది ప్యాసింజర్లు బెంబేలెత్తిపోయారు. ప్రాణాలు గుప్పిట పట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి. అటు.. ఏవియేషన్ యంత్రాంగానికిక్కూడా చుక్కలు కనిపించాయి. గత మూడు రోజుల్లోనే మొత్తం 15 బాంబ్ థ్రెట్స్ నమోదయ్యాయి.
బుధవారం.. ఈ ఒక్కరోజులోనే ఆరు విమానాలకు బాంబు బెదిరింపులొచ్చాయి. కాకపోతే అన్నీ ఫేకే..! అందరూ క్షేమం. మూడు ఇండిగో, రెండు స్పైస్‌జెట్.. ఒకటి ఆకాశ ఎయిర్.. మొత్తం ఆరు ప్లేన్లలో ప్రయాణికుల్ని బెంబేలెత్తించాయి బోగస్ ఫోన్‌కాల్స్. ఢిల్లీ నుంచి చికాగో వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం.. అగంతకుల బెదిరింపు కారణంగా దారిమళ్లి ంచాల్సి వచ్చింది.
సీక్రెట్‌గా ఒక రిమోట్ ఎయిర్‌పోర్ట్‌లో దింపి.. అందులోని 200 మంది ప్రయాణికుల్ని కాపాడారు. వీళ్లను ఎయిర్‌లిఫ్ట్ చేయడం కోసం..రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన అఅ–330 యుద్ధ విమానాన్ని వాడారు. ఇటీవలే తిరుపతి విమానాశ్రయానికే బెదిరింపు లేఖ వచ్చింది. ఈ–మెయిల్ ద్వారా సీఐఎస్ఎఫ్ అధికార వెబ్‌సైట్‌కు పంపిన లేఖను గోప్యంగా ఉంచింది ఎయిర్‌పోర్టు
అథారిటీ. పోలీసులకు ఫిర్యాదు చేసి, ఈ–మెయిల్ ఆధారంగా నిందితుడ్ని పట్టుకునే ప్రయత్నం జరుగుతోంది. ఒకవైపు ప్యాసింజర్లకు అసౌకర్యం.. మరోవైపు ఫ్లయిట్ షెడ్యూల్స్ మార్చాల్సి రావడం..! ఫేక్ కాల్స్‌తో ఈ హైరానా పడలేకున్నాం అంటూ ప్రైవేట్ ఎయిర్‌లైన్ సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెరుగుతోంది.




## గుంతల దారికి సుంకం చెల్లించాలా?

కాటారం: జాతీయ రహదారుల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలకు దారి సుంకం వసూలు అప్పగిస్తోంది. 353(సీ) జాతీయ రహదారిపై మేడిపల్లి వద్ద వసూలు కేంద్రం(టోల్ ప్లాజా) ఏర్పాటుచేశారు. కొద్ది రోజుల్లో దీన్ని ప్రారంభించబోతుండగా, ప్రస్తుతం ట్రయల్ రన్‌ని ర్వహిస్తున్నారు. ఏ వాహనానికి ఎంత టోల్ పన్ను వసూలు చేయాలనేది ఇప్పటికే నిర్ణయించారు. అయితే రహదారి నిర్వహణ అధ్వానంగా మారి, గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నా..
దారి సుంకం చెల్లించాలా అని వాహనదారులు వాపోతున్నారు. భారీ వాహనాల రాకపోకలతో ఈ దారి అక్కడక్కడా కుంగిపోగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారిని మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# విలువైన భూముల్లో అక్రమ కట్టడాలు



గంగాధర: పట్టా భూములైనా, సర్కారు భూములైనా కబ్జాకు కాదేది అనర్హమంటూ ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు. మారుమూల పల్లెల్లో సైతం గుంట స్థలం రూ.లక్షల్లో ధరలకు రెక్కలు రావడంతో ఇక వాణిజ్య స్థలాలను వదలిపెట్టడంలేదు. ఇందుకు చెరువులు, కుంటల శిఖం భూములతోపాటు సాగునీటి కాలువలను సైతం కబ్జా చేస్తున్నారు. అక్రమ కట్టడాలకు పాల్పడుతుండగా అవి కాస్తా కుచించకపోయి వాటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. గంగాధర మండలం నారాయణపూర్ జలాశయం పరిధిలో మంగపేట ఎల్లమ్మ చెరువు నుంచి వేములవాడకు కుడి కాలువ 19 కి.మీ ఇప్పటికే పూర్తి చేశారు. కాలువ 60 మీటర్ల వెడల్పుతో నిర్మించగా కుడి వైపు దారికి 4 మీటర్లు, ఎడమ వైపు దారికి 6 మీటర్ల స్థలం వదిలిపెట్టారు. ఇక వాణిజ్య కేంద్రంగా ఉన్న గంగాధర ప్రధాన కూడలిలో మాత్రం 1.6 కి.మీ పొడవునా 45 మీటర్ల వెడల్పుతో ఇరువైపులా దారులకు స్థలం వదిలి కాలువ తవ్వారు. ఈ కాలువ పరిధిలో 12 డిస్ట్రిబ్యూటరీలు, వాటికింద ఉపకాలువల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టారు. ఇక ర్యాలపల్లి వైపు ఎడమకాలువ 20.5 కి.మీ 40 మీటర్ల వెడల్పుతో పూర్తి చేయగా దానికింద 10 ఉపకాలువలు తవ్వారు. భూసేకరణ జరిపి బాధితులకు అప్పటికే నష్టపరిహారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కాలువ పక్కనున్న భూములు పంటలకు అనువుగా ఉండి కొందరు ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన గంగాధర ప్రధాన కూడలి (మధురానగర్ (గ్రామ పంచాయతీ)లో గుంట స్థలం కనీస ధర రూ.15 లక్షలు పలుకుతుండగా కబ్జారాయుళ్ల కన్నుపడింది. గంగాధర ప్రధాన కూడలి నుంచి కురిక్యాల రెవెన్యూ శివారు (పిట్టలపల్లి) వరకు 1.6 కి.మీ వాణిజ్య కేంద్రంగా ఉండి ఇక్కడి భూములకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండు ఉంది. కొందరు కాలువ పక్కనున్న దారులను వదిలిపెట్టకుండా ఆక్రమించి కట్టడాలు చేస్తున్నారు. గతంలో కాలువ నిర్మాణం జరుగుతుందని తెలిసి కొందరు అక్రమ కట్టడాలతో నష్టపరిహారం పొందగా, మరికొందరు కాలువ తవ్వకం జరిగి దారులకు వదిలిపెట్టిన స్థలాలు ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపట్టారు. ఇంకొందరు ఇదంతా తమదే స్థలమంటూ కాలువ భూములను అమ్ముకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటంతటికీ సాగు నీటిశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలున్నాయి. కాలువ నిర్మాణానికి భూసేకరణ జరిపిన అధికారులు అప్పట్లోనే హద్దులు నిర్ణయించి కంచె వేస్తే విలువైన భూములు కబ్జాకు గురయ్యే అవకాశం ఉండదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే ఎల్లంపల్లి పైపులైన్ల వెంట దారులతోపాటు పైపులైన్ల పైభాగాన్ని ఆక్రమించి పంటలు వేస్తుండగా పైపులైన్లకు ప్రమాదం పొంచి ఉంది.
అధికారులు స్పందించి కాలువల భూములు కాపాడాల్సిన అవసరముంది. నిర్మాణ దశలో ఉన్న కాలువ భూములు ఎవరు ఆక్రమించినా సర్వే చేసి తొలగిస్తాం. కాలువకు కుడి వైపు ఆరు మీటర్లు, ఎడమ వైపు 7 మీటర్ల దూరంలో మురుగుకాలువలు నిర్మించి దారులు వేయాల్సి ఉంది. ఇప్పటికే భూసేకరణ జరిపి నష్టపరిహారం కూడా అందజేశాం. గతంలో నిర్మించిన వాటికి కూడా పరిహారం అందజేశాం.

# సాగునీటి సమస్యలకు చెక్!

ధర్మపురి: ఏళ్ల తరబడి సాగునీటి రంగంలో క్షేత్రస్థాయి సిబ్బంది లేక చివరి ఆయకట్టుకు నీరందించడం గగనంగా మారింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన ప్రకటనతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఓ వైపు జిల్లాలో గోదావరి ఎత్తిపోతల పథకాలు, రోళ్లవాగు ప్రాజెక్టు, అక్కపల్లి చెరువు రిజర్వాయర్, బోలిచెరువు, జంగనాల ప్రాజెక్టు, యశ్వంతరావుపేట ప్రాజెక్టు లాంటివి ఉండటం.. మరోవైపు డీ–53, డీ–86 ప్రధాన కాలువలు ఉన్నాయి. వీటి కింద లక్ష ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. కాలువల ద్వారా నీటిని వదిలిన సమయంలో అవి పూడికతో, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో ఏటా చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. గోదావరి ఎత్తిపోతల పథకాలు నూతనంగా నిర్మించడంతో వీటి కింద 20 వేల ఆయకట్టు పెరిగింది. ఈ పథకాలకు క్షేత్రస్థాయి సహాయ సిబ్బంది లేక నిర్వహణకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. గోదావరికి వరదలు వచ్చినప్పుడల్లా రైతులు సమష్టిగా పథకాలను బాగు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నూతన నియామక ప్రక్రియ రైతులకు దోహద పడనుంది. గోదావరి ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లకు ఎంతమంది ఎలక్ట్రిషియన్లు, ఫిట్టర్లు, పంపు మెకానిక్‌లు అవసరమో ప్రతిపాదించాలని ప్రభుత్వం ఇటీవల ఇరిగేషన్ అధికారులకు లేఖలు ఆ శాఖ ప్రధాన కార్యదర్శి ద్వారా పంపించింది. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో అన్ని పథకాలకు కలిపి 120 మంది వరకు అవసరం ఉంటారని నివేదించారు. ప్రభుత్వం 22 జులై 2016న నీటిపారుదల శాఖ జారీ



చేసిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకుంటే ప్రధాన కాలువపై ప్రతి 9 కి.మీ.కి ఒకరు, ఉప కాలువపై ప్రతి 112 కి.మీల వరకు మరొకరు, డిస్ట్రిబ్యూటర్‌పై ప్రతి 2,500 ఎకరాల ఆయకట్టుకు లస్కర్లు ఉండాల్సి ఉండగా అమలు కావడం లేదు. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన ప్రకటన, ప్రభుత్వం ప్రతిపాదనలను కోరడం నీటి పారుదల నిర్వహణలో నెలకొన్న దశాబ్దాల సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారు. సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు వేస్తుంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొత్తగా లస్కర్లు, సహాయకుల నియామక ప్రక్రియకు సబంధించిన ప్రతిపాదలను ప్రభుత్వానికి నివేదించాం. వీరిని నియమిస్తే సాగునీటి సరఫరా సమస్యలు చాలా వరకు తగ్గే అవకాశముంది.

## చెత్త సేకరణ వాహనాల

# వినియోగంలో బల్దియా నిర్లక్ష్యం



జగిత్యాల: జగిత్యాల పట్టణంలో 48 వార్డుల నుంచి నిత్యం 70 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నారు. వార్డుల విలీనం తరువాత గృహాల సంఖ్య పెరగటం, కాలనీలను విస్తరించడంతో చెత్త సేకరణ బల్దియాకు సవాలుగా మారింది. వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆటోలు, ట్రాక్టర్లు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. దీంతో బల్దియా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14 లక్షలతో ఏడాది క్రితం ట్రాక్టరును.. రెండు నెలల కింద రూ.25 లక్షలతో 4 కొత్త ఆటోలను కొనుగోలు చేశారు. వీటిని వెంటనే ప్రారంభించి వినియోగించాల్సిన అవసరం ఉన్నా.. నిర్లక్ష్యంతో పక్కన పెట్టేశారు. స్థానిక 45వ వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది వారం రోజులుగా చెత్త తొలగించలేదు. దసరా పండగపూట కాలనీవాసులు దుర్గంధంతో విసిగిపో యారు. కారణమేంటని కాలనీవాసులు ఆరా తీస్తే ఈ వార్డుకు చెందిన వాహనం 2 నెలలుగా మరమ్మతులో ఉందని పురపాలక సిబ్బంది తెలిపారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసినా వార్డులకు కేటాయించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ చిత్రంలో ముసుగుకప్పి కనిపిస్తుంది కొత్త ట్రాక్టరు. చెత్త సేకరణ కోసం రూ.14 లక్షలు వెచ్చించి బల్దియా ఏడాది కిందట దీన్ని కొనుగోలు చేసింది. షోరూం నుంచి తెచ్చి విద్యానగర్ నీళ్లట్యాంకు వద్ద చెట్టుకింద ఇలా నిలిపారు. పురపాలిక అధికారుల నిర్లక్ష్యంతో సంవత్సరం నుంచి వినియోగానికి దూరమై తుప్పుపడుతోంది. పురపాలిక అధికారులకు మరమ్మతులపై ఉన్న శ్రద్ధ వాహనాల నిర్వహణపై లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదికి రూ.20 లక్షల చొప్పున మరమ్మతులకు వ్యయం చేస్తున్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేయాలనే డిమాండ్ రెండేళ్లుగా ఉన్నా అధికారులు నిర్లక్ష్యం వహించారు. వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ కొరవడటం.. సభ్యుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో కొత్త వాహనాలు కొనుగోలు చేసినా మరమ్మతుల యావలోపడి వీటి నిర్వహణ మరిచారు. ప్రస్తుతం 15 ఆటోలు మరమ్మతు కోసం నెలల తరబడి మెకానిక్ షెడ్లలో మగ్గుతున్నాయి. తరచూ కమిషనర్లు మారటం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు సిబ్బంది మరమ్మతుల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

# సిమెంటు పరిశ్రమను అడ్డుకుంటాం

భువనగిరి: ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోబోమని, తరిమికొడతామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. రామన్నపేటలో నెలకొల్పుతున్న సిమెంటు ఫ్యాక్టరీని రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రాణాలైన అర్పించి అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని ఆపేస్తా మని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసే వరకు తిరుగుబాటు చేస్తామని అన్నారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లా డుతూ రామన్నపేట పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని పలువురు రైతుల వద్ద గతంలో సుమారు 360 ఎకరాల భూమిని కొను గోలు చేసి నేడు ఆ రైతుల ప్రాణాలను మింగే పరిశ్రమ నిర్మిస్తామంటే ఊరుకోబోమన్నారు. వ్యవసాయం, కులవృత్తులపై ఆధారపడిన ప్రజలకు పరిశ్రమ ఏర్పాటుతో గాలి, నీరు కాలుష్యకారంగా మారి వ్యవసాయం జరగక ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి కోల్పోయి ప్రజలు వలసలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. జనావాసాలకు దూరంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా ఎటూ చుట్టు రెండు కిలో మీటర్ల పరిధిలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు. ఫ్యాక్టరీని నిలుపుదల చేయకుంటే తిరుగుబాటు చేస్తామని జైలుకైనా వెళతామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. ప్రజాఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు. భువనగిరి మునిసిపల్ మాజీ చైర్మన ఎనబో యిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన




గోపాల్, నర్సింహ, నాకోటి నగేశ, మల్లేశం, దయాకర్, బొక్క మాధవరెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణను రాజకీయాల కతీతంగా వ్యతిరేకించి కాలుష్య పరిశ్రమను పారదోలాలని అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ మూలంగా రామన్నపేట పర్యావరణ ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మండల ప్రజలంతా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్ల అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ.రేహన, అఖిలపక్ష నాయకులు పల్లపు దుర్గయ్య, ఊట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ.ఫజల్‌బేగ్, జమీరుద్దీన, నకిరెకంటి నరేందర్, గూనిరాజు, హనుమంతు, గొరిగె సోములు పాల్గొన్నారు.

## డిజిటల్ టీవీ సెగ్మెంట్‌లో ఎయిర్‌టెల్ దూకుడు..

# టాటా ప్లే కొనుగోలుకు చర్చలు!

ప్రముఖ టెలికాం కంపెనీభారతీ ఎయిర్‌టెల్ తన డిజిటల్ టీవీ సెగ్మెంట్‌ను విస్తరించే పనిలో పడింది. అందులో భాగంగా దేశీయ అతిపెద్ద డైరెక్ట్ టు హోమ్ సర్వీస్ ప్రొవైడర్ అయిన టాటా ప్లేని కొనుగోలు చేయాలని చూస్తోంది. ఈమేరకు టాటా గ్రూప్‌తో చర్చలు జరుపుతున్నట్లుఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనామిక్ టైమ్స్'తన కథనంలో పేర్కొంది. ఓవర్–ది–టాప్ స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ టీవీ విభాగంలో ఎయిర్‌టెల్ తన ఉనికిని బలోపేతం చేసుకొనేందుకు టాటా ప్లేను కొనుగోలుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పదం కుదిరి టాటా ప్లేను కొనుగోలు చేస్తే టాటా తన సబ్‌స్కేల్ కంటెంట్, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యకలాపాల నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది. 2017లో టాటా కన్స్యూమర్ మొబిలిటీ వ్యాపారాన్ని భారతీ ఎయిర్‌టెల్ కొనుగోలు చేసిన తర్వాత.. రెండు సంస్థల మధ్య జరగనున్న రెండో ఒప్పందం కానుంది.ఈమేరకు టాటా గ్రూప్‌తో చర్చలు జరుపుతు న్నట్లుఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనామిక్ టైమ్స్'తన కథనంలో పేర్కొంది. ఓవర్–ది–టాప్ స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్




పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ టీవీ విభాగంలో ఎయిర్‌టెల్ తన ఉనికిని బలోపేతం చేసుకొనేం దుకు టాటా ప్లేను కొనుగోలుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డీటీహెచ్ విభాగంలో 20.77 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు, 32.7శాతం మార్కెట్ వాటాతో టాటా ప్లేమార్కెట్ లీడర్‌గా ఉన్నప్పటికీ.. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఏకీకృత నికర నష్టం రూ.353.8 కోట్లుగా ఉంది. మరోవైపు ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ కూడా నష్టాల్లో ఉంటూనే

# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

ధర్మారం:విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మారం ఏఎస్ఐ జలీల్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై సెల్ఫోన్లో వాడకంపై ధర్మారం పోలీసుల ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జలీల్ మాట్లాడుతూ.. బాలికల భద్రతపై వివరించారు. విద్యార్థులు సైబర్ నేరాల నుండి దూరంగా ఉండాలని, సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల గురించి, అప్రమత్తంగా ఉండాలని తద్వారా లాభ నష్టాలు, బీరీజు వేసుకొని మంచిని మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు యువతలో పెరుగుతున్న దురలవాట్ల గురించి, వివరిస్తూ చెడు మార్గాలను చదివించాలని విద్యార్థులందరికీ వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఏ విధంగా ఉండాలి, సహచరుల ప్రవర్తనలో బాలికలకు లైంగికంగా ఇబ్బంది కలిగే విధంగా ఉంటే వెంటనే 1098 నంబర్ కి కాల్ చేసి నిర్భయంగా ఉండవచ్చునని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులు అందరూ ప్రస్తుత మొబైల్ వాడకం అనవసర ఆకర్షిత ప్రభావాలను వ్యతిరేకిస్తూ.. విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యకు



సంబందించి మాత్రమే ఉపయోగించు కోవాలని అన్నారు. మొబైల్ గేమ్స్ ఇతరత్రా విషయాలకు ఉపయోగించరాదని తెలిపారు.

ఒక వేళ మీ మొబైల్ ద్వారా బ్యాంక్ నుండి అమౌంట్ మీకు తెలియకుండా డెబిట్ ఐతే వెంటనే సైబర్ క్రైమ్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకి 100,1930 టోల్ ఫ్రీ నంబర్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేని రాజ్ కుమార్, ఏ ఎస్ ఐ జలీల్, పోలీసులు రజినీకాంత్, మధుసూధన్ రెడ్డి,తిరుపతి, పాఠశాల ఐయామ్ ఉపాధ్యాయులు బైక్ అని కొమరయ్య సంజీవరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు,ఎన్ బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్ష బీమాను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తోగుట:సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ జలందర్ అన్నారు. భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదే శాల మేరకు మండలంలోని చందాపూ ర్ గ్రామంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం భాగంగా ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ సెక్యూ రిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సంవ త్సరానికి రూ. 20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా పొందడానికి అవకాశం వుందన్నా రు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 436 సంవత్సరానికి రూ. 436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులు ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్స్ పై అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి ఎలాంటి ఓటీపీలు సివివి నెంబర్లు అడిగే



అవకాశం ఉండదని సూచించారు. ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీ సర్ భరత్ కుమార్, మాజీ సర్పంచ్ బొడ్డు నర సింహులు, బ్యాంకు మిత్ర కుమార్, ఆర్థిక అక్షరా స్యత కేంద్రం కౌన్సిలర్ ఎనుముల శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నాణ్యమైన పత్తిని మార్కెట్ తెచ్చి మద్దతు ధర పొందాలి

జమ్మికుంట: రైతులు అరుగాలం శ్రమించి పండించిన పత్తిని ఆరబెట్టి సిసిఐ నిబంధనల ప్రకారం మార్కెట్ లో విక్రయించి ,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రైతులకు సూచించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్ళు ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. సిసిఐ సంస్థకు పత్తిని విక్రయించాలనుకునే రైతులు తమ ఇంటి వద్దనే పత్తిలో నీళ్ళు చల్లకుండా, పత్తిని శుభ్రపరిచి, తేమ శాతం 8 నుండి 12 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఉన్న పత్తికి క్వింటాల్ ధర 7,521 రూపాయల నుం డి 7, 221. 16 మద్దతు ధర ఉంటుందన్నారు. పత్తిని సిసిఐకి విక్రయించడానికి తీసుకువచ్చే రైతులు తమ వెంట రైతుకు సంబందించిన ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం చేసుకున్న పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ తో అనుసంధానం చేసుకున్న మీ ఫోన్ కు వోటిపి వచ్చే సెల్ తప్పకుండ వెంట ఉండాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో డిడియం పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, హుజురాబాద్ ఆర్ డి ఓ రమేష్ బాబు, సిసిఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎస్ రాజు, అడితిదారులు, ఖరీదు దారులు, రైతులు, హమాలీ దాడ్ వాయిలు, కార్మికులు ఉన్నారు.

## మంత్రి పొన్నంను

# విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదు



కోహెడ :కోహెడ మండలానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది నెలల కాలంలో రూ.50 కోట్ల నిధులను మంజూరు చేశారని, అలాంటి మంత్రి పొన్నంను విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదని పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్లు, విద్య, వైద్యం కోసం కృషి చేస్తున్న మంత్రిని విమర్శించడం సరైన చెర్య కాదన్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత 10 సంవత్స రాలు పదవిలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు చేసిన అభివృద్ధి ఏదో చూపిం చాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇస్తానన్న 2 కోట్ల ఉద్యోగాలు ఏమ య్యాయని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను చివరి దశలో ఇవ్వకపోగా వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్దిదారులకు అందజేశరన్నారు. నియోజ కవర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తంగళ్ళపల్లి గ్రామంలో రూ. 180 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయుటకు భూమి పూజ చేశారన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి నిధులు మంజూరు చేసి, మహిళల తో ప్రతి పాఠశాలలో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమించిన

# వారిపై కేసులు నమోదు..

సుల్తాన్ బజార్ :దర్జాగా ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న నాలుగు షాపు యజమానులపై సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు కేసునమోదు చేశారు. జాంబాగ్ ఫ్రూట్ మార్కెట్ పరిధిలో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలకు ఉపయోగిస్తున్న నాలుగు షాపుల యజమానులపైసుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు,అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లలో ఒక కేసు నమోదు కోసం ఫిర్యాదు చేసినటు సుల్తాన్బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్ రాంబాబు తెలిపారు. రాజేంద్రన గర్ హసన్ నగర్ కు చెందిన అజారుద్దీన్ ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా గల ఫుట్ పాత్ ను ఆక్రమించి ఫుట్ పాత్‌నుకబ్జా చేసి నఫీజ్ ఫ్రూట్స్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్న ఆసిఫ్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్, మాషా అల్లా ఫ్రూట్స్ పేరిట వ్యాపారం చేస్తున్న మాసబ్ ట్యాంక్ జిర్రా ప్రాంతానికి చెందిన మహ్మద్ జాఫర్లపై అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.



# పంటలపై ఆగని గజదాడులు

కల్లూరు,:: పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పాళెం, పాతపేట, ఆవులపెద్దిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో రాత్రి నుంచి వేకువజాము వరకు ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేసింది. ముందుగా పాళెంలోని చలపతికి చెందిన అర ఎకరా వరి, సోమశేఖర్‌కు చెందిన అర ఎకరా టమోటా పంటను నాశనం చేశాయి. అక్కడినుంచి ఆవులపెద్దిరెడ్డి గారిపల్లె సమీపానికి చేరుకుని నాగరాజుకు చెందిన అర ఎకరా వరిని తొక్కేశాయి. తర్వాత పాతపేట పంచాయతీ పూరేడువారిపల్లె వద్దకెళ్లి సత్యనారాయణకు చెందిన 50 అరటిచెట్లు, 10 కొబ్బరిచెట్లు, పశుగ్రాసం, వాసుకు చెందిన అర ఎకరా వరిని ధ్వంసం చేశాయి. కల్లూరులోని శ్రీనివాసులుకు చెందిన 5 మామిడిచెట్లు, రైతు మురళికి చెందిన 3 కొబ్బరిచెట్లను విరిచేశాయి. పాతపేట సమీపంలోని చాకిరేవు వంక వద్దకు చేరుకుని పగలంతా తిష్ఠ వేశాయి. ఈ ఏనుగుల గుంపును సదుం మండలం మీదు గా పలమనేరు కౌండిన్య అడవివైపు మళ్లించాలని ఎఫ్‌ఆర్‌వోలు థామస్ సుకుమార్, బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్ఎసవో షఫి, ఎఫ్‌బీవోలు మున్నా, శ్రీదేవి తమ సిబ్బందితో ప్రయత్నం



చేశారు. అయితే సాయంత్రానికి మళ్లీ పులిచెర్ల మండలం వైపు అడుగుల వేశాయి. అటవీశాఖ అధికారులు టపాకాయలు కాల్చినా రాత్రి ఏడు గంటలసమయానికి కల్లూరు సమీపంలోని ఎద్దలవారిపల్లె వద్దకు చేరుకున్నాయి. కల్లూరు సమీపానికి ఏనుగుల గుంపు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రాత్రికి పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ విభాగంలోకి ఏనుగుల గుంపును రానీ యకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.


# కుంకీలతో గజదాడులను అరికడతాం



కల్లూరు, : జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల దాడులను అరికట్టేందుకు త్వరలో కుంకీ ఏనుగులతో రక్షణ చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ అజయ్‌కుమార్ నాయక్, తిరుపతి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం తెలిపారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ ప్రాంతాన్ని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా డీఎఫ్‌వోలు భరణి, వివేక్, జగన్నాధసింగ్‌లతో కలిసి వారు పరిశీలించారు. పలమనేరు కౌండిన్య అటవీప్రాంతం నుంచి రెండేళ్ల క్రితం పులిచెర్ల మండలంలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో ఏనుగులు దాడులు చేస్తున్న తీరు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఏనుగుల గుంపు సంచరించే అటవీ ప్రాంతాలను మ్యాప్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ ఏనుగుల గుంపు జనారణ్యంలోకి వస్తుండడంతో జరుగుతున్న నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గజదాడులను కుంకీ ఏనుగుల సాయంతో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఏనుగుల గుంపును కౌండిన్య అటవీప్రాంతం వైపు తీసుకెళ్లేందుకు కుంకీ ఏనుగులను తీసుకొస్తామని తెలిపారు. ఫ్లయింగ్‌స్కాడ్ డీఎఫ్‌వో గురుప్రభాకర్, మదనపల్లె సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు, ఎఫ్‌ఆర్‌వోలు థామస్ సుకుమార్, ప్రియాంక, వేణుగోపాల్, మాధవి, ఫ్లయింగ్ స్కాడ్ ఎఫ్‌ఆర్‌వో చంద్రశేఖర్,
డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్ఎస్‌వో మహ్మద్ షఫీ, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీలో శుక్రవారం రాత్రి పంటలపై గజదాడులు కొనసాగాయి. కొబ్బరి, వరి, మామిడి పంటలకు అపారనష్టం వాటిల్లింది. కుమ్మరపల్లిలో సి. కృష్ణయ్యకు చెందిన 11 కొబ్బరిచెట్లు, 3 మామిడిచెట్లు, ఎం. కృష్ణయ్యకు చెందిన 3 మామిడిచెట్లతో పాటు పశుగ్రాసాన్ని ఏనుగులు ధ్వంసం చేశాయి. వంకాయలపాటివారిపల్లిలో రవీంద్ర నాయుడికి చెందిన ఎకరా వరిపంటను ధ్వంసం చేసిన ఏనుగులు 20 మామిడిచెట్లను విరిచేశాయి.

# మనసు పెడితేనే మహిళా మార్టులు!

అనంత :మహిళా మార్టులు ఈ మధ్య తరచుగా వినిపిస్తున్న పేరు. ప్రభుత్వ భవనంలో కొన్ని మార్టులు ఏర్పాటు చేసి వాటిని డ్వాక్రా గ్రూపులకు అప్పగించి వారి ఉత్పత్తులను అమ్ముకొనేలా రూపొందించి వారి అభివృద్ధికి బాటలు పరిచేలా చేయడమే వీటి ఉద్దేశం. అనంతలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా మహిళా మార్టులు ఏర్పాటు చేయడానికి అన్ని వనరులు ఉన్నా ఇప్పటి దాకా అధికారులు ఆదిశగా కదలిక లేదు. తాజాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో మహిళా మార్టులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పడంతో ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అనంతపురంలో ప్రభుత్వ భవనం ఉంటే మహిళలకు ఉచితంగా ఇచ్చి అక్కడ మార్టు ఏర్పాటు చేయడానికి తన సహకారం అందిస్తానని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మెప్మా అధికారులను సైతం ఆదేశించడంతో అధికారులు స్థలం అన్వేషణ చేస్తున్నారు. అనంతపురం నగరంలో పేద, మధ్య, సంపన్న మహిళలు సైతం డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే సంఘాల్లో సభ్యులుగా ఉండటంతో మనసు పెడితే నగరంలోని పలు ప్రాంతాల్లో కనీసం 10 మార్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అనంతలో మార్టు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నా వైకాపా హయాంలో ఒక్కటీ ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం చొరవ చూపితే ఏర్పాటు సాధ్యం అయ్యే అవకాశం ఉంది. డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపుతున్నారు. లక్ష్యాలు నిర్దేశిస్తుండటంతో రుణం సులభంగా ఇచ్చే అవకాశం ఉంది. బ్యాంకు లింకేజీ ద్వారా ప్రతి సంఘానికి రూ.10 లక్షలు ఇస్తున్నారు. మార్టు ఏర్పాటు చేస్తే అదనంగా రూ.20 లక్షలు ఇస్తారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు ఇచ్చిన రుణం ద్వారా రూ.30 లక్షలు తీసుకొని ఐక్యంగా ఉన్న కొన్ని సంఘాలను కనీసం నాలుగు సంఘాలు రూ.1.20 కోట్లు ఖర్చు చేస్తే ఒక్కో చోట ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇందుకు ఐక్యత, నిబద్ధత, అధికారుల ప్రోత్సాహం ఉంటేనే సాధ్యం అవుతుంది.



ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండేళ్ల క్రితమే రెండు మహిళా మార్టులు ఏర్పాటు చేశారు. నార్పలలో ఏర్పాటు చేసిన మహిళా మార్టు ఆశావహంగా సాగుతోంది. ఇక్కడ మండలంలోని మహిళలు అంతా కలిసి ఒక్కో సంఘం సభ్యురాలి నుంచి రూ.200 నుంచి రూ.300 వరకు మహిళా మార్టుకు చెల్లించి సభ్యులు అంతా కలిసి కో ఆపరేటివ్ సొసైటీగా ఏర్పాటు చేసుకోవడంతో అందరూ భాగస్వామ్యులు అవుతారు. మహిళా సంఘంలోని సభ్యులే సరకులు కొనుగోలు చేయడం, నిత్యం మార్కెట్‌కు అనుగుణంగా ధరలు నిర్ణయించి ఇతర ప్రైవేటు వాటి కంటే తక్కువ ధరకు అంటే కొంతవరకు మాత్రమే లాభం ఉంచుకొని విక్రయాలు చేస్తారు. రెండేళ్లకే ఆయా మహిళా గ్రామైక్య సంఘాలకు రూ.8.78 లక్షలు ఆదాయాన్ని జమ చేశారు. బత్తలపల్లిలో ఉన్న మహిళా మార్టును సక్రమంగా నిర్వహించుకోలేక పోవడంతో కనీసం బ్యాంకుకు సక్రమంగా రుణం చెల్లించలేని పరిస్థితి ఉంది. నిబద్ధత, మార్కెట్‌కు అనుగుణంగా, అధికారుల నిత్యం పరిశీలనతో మార్టు నిర్వహిస్తేనే లాభాల బాటలో పయనిస్తుందనడంలో నార్పలలోనే మార్టు నిదర్శనం.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం: కలెక్టర్



హిందూపురం:ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, సర్జన్, స్పెషలిస్టుల సేవలు, ఎన్టీఆర్ వైద్యసేవలు సమర్థంగా సద్వినియోగం చేసుకొని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ భవనంలో తొలి హెచ్‌డీసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్‌తోపాటు డీసీహెచ్ఎస్ ఉపేంద్రనాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ లింగన్న, ఆర్ఎంవో దేవిడ్‌రాజు, హెచ్‌డీసీ సభ్యులు విద్యాసాగర్, ప్రభుకుమార్, శ్రీదేవీ పాల్గొని ఆసుపత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వ్యాధి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే అందరి సంకల్పమన్నారు. దీనికి ఉన్న సౌకర్యాలేమిటి, ఇంకా ఎలాంటి సదుపాయాలు అవసరం, అనే విషయాలపై సమావేశంలో కమిటీ సభ్యులు, తాము చర్చించామన్నారు. హెచ్‌డీసీ నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసుపత్రికి ప్రసవానికి వచ్చిన వారిని పూర్తిగా పరిశీలించి ఇక్కడ వైద్యసేవలు అందించేందుకు అవసమైన సౌకర్యాలు లేని సమయంలో మాత్రమే ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయాలని, దీనిపై వైద్యులకు సూచనలివ్వాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఆసుపత్రిలో వైద్యసేవలు కొలిక్కి తీసుకొస్తామని అందులో భాగంగానే ఆర్డీవో తాను ఆసుపత్రిని తనిఖీ చేస్తున్నామన్నారు. సాయంత్రం వేళల్లో ఓపీకి వైద్యులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు హాజరుకాకుండా ఇద్దరు వైద్యులు జీతం తీసుకొంటున్నారని విలేకరులు కలెక్టర్‌తో ప్రస్తావించగా దీనిపై నివేదిక అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవల కౌంటర్, మాతాశిశు ఆసుపత్రిని పరిశీలించి ఫీడింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.

# అందని సాగునీరు..

గోవిందరావుపేట:లక్నవరం జలాశయంలో సమృద్ధిగా సాగు నీరు ఉన్న గోవిందరావుపేట మండలంలోని ఆయకట్టు రైతులకు అందని దుస్థితి నెలకొంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 33.5 అడుగులు (1.945 టీఎంసీలు) దాటి ప్రవహించి ఇటీవల మత్తడి పోసింది. వర్షాలు తగ్గడంతో పంటలు ఎండిపోతున్నాయి. ప్రధాన కాల్వలో పూడిక, పిచ్చిమొక్కలు పెరగడంతో కాల్వల నుంచి నీరు రాక రైతులు అవస్థలు పడుతున్నారు. దీంతో చేసేది లేక మూడేళుగా రైతులందరూ చందాలు వేసుకొని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించడం లేదు. జలాశయంలో సాగుకు సరిపడా నీరు ఉన్న కాల్వల నుంచి నీరు అందక చాలా చోట్ల పొలాలు బీటలు వారుతున్నాయి. లక్నవరం జలాశయానికి ఐదు ప్రధాన కాల్వలు ఉన్నాయి. రంగాపూర్, నర్సింహుల, 1, 2, కోట కాల్వ, శ్రీరాంపతి కాల్వలు ఉన్నాయి. ప్రధాన కాల్వల్లో పూడిక, పిచ్చి మొక్కలు చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. గతంలో రైతుల నుంచి నీటి తీరువా వసూలు చేసి కొంత మొత్తం కాల్వల నిర్వహణకు కేటాయించేవారు. దానిని రద్దు చేయడంతో సమస్య తీవ్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రధాన కాల్వల పూడికతీత పనులకు నిధులు కేటాయించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దళారులు చెప్పిందే ధర..

# కర్షకుడి ఇంట కన్నీటి ధార

కొత్తచెరువు:జిల్లాను కొద్దిరోజులుగా వరుణుడు వీడటం లేదు. రోజూ ఏదో ఒక సమయంలో పలకరిస్తూనే ఉన్నాడు. కర్షకులకు కన్నీరు మిగిలిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో వరద కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం పెట్టుబడి కూడా చేతికి అందకపోతే ఎలాగని కన్నీరు మున్నీరవుతున్నారు. వర్షాలకు వేరుసెనగ, మొక్కజొన్న, పత్తి, కంది, టమాటా తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, విక్రయించుకునేందుకు మార్కెట్ సౌకర్యం లేక దళారులు చెప్పిన ధరకే విక్రయించు కోవాల్సిన పరిస్థితి వచ్చింది. పంటలు వర్షానికి తడిసిపోవడం, మొల్లకెత్తడంతో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడంతో దళారులు రంగ ప్రవేశం చేసి, నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. తుకాల్లో సైతం మోసాలు చేస్తూ మరింత నష్టం మిగిలిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఇటీవల కురిసన వర్షాలకు 1,488 హెక్టార్లలో పంట దెబ్బతిందని అధికారులు నివేదికలు రూపొందించారు. జిల్లాలో సాగు విస్తీర్ణం 2,44,763 హెక్టార్లు ఉండగా, 1,49,242, హెక్టార్లలో పంటలు సాగు చేశారు. ఇందులో 1488 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలో వేరుసెనగ 580 ఎకరాలు, వరి 612, జొన్న 64, మొక్కజొన్న 127, కొర్ర 24, కంది 34, పత్తి 41, సామ 4, పొగాకు 2 చొప్పున ఎకరాల్లో నష్టం జరిగినట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. జిల్లాలో ప్రధానంగా వేరుసెనగ 1,74,910 హెక్టార్లలో, వరి 5,031, కంది 26,528, ఉలవ 9,193, జొన్నలు 1,418, సజ్జలు 904, మొక్కజొన్న 15,221, కొర్ర 667, పెసలు 1046, అలసంద



924, ఆముదం 3,230, పత్తి 2,339 హెక్టార్లలో పంటలు సాగు చేశారు. తీరా చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో పంటలు నిల్వ చేసేందుకు సౌకర్యం లేక తడిసి దెబ్బతిన్నాయి. 45 కేజీల వేరుసెనగ బస్తా రూ.2500లకే, మొక్కజొన్న క్వింటా రూ.2000లకే దళారులకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొత్తచెరువు మండలం ఇరగంపల్లికి చెందిన రైతు రామలింగం మూడెకరాల్లో వేరుసెనగ సాగు చేశారు. తుపానుకు ముందే రెండెకరాల్లో పంట తొలగించారు.
ఎకరాలోని పంట తొలగించి పొలంలో ఉన్నప్పుడే తుపాను పట్టుకుంది. నాలుగైదు రోజులపాటు ఎడతెరిపిలేని వర్షంతో పొలంలో కాయలు తడిసిపోయాయి. దీంతో వేరుసెనగ కట్టే కుళ్లిపోగా కాయలు రంగుమారి, మోసులెత్తాయి. ఎకరాలో పండిన వేరుసెనగ కాయలు విడిపించటానికి రూ.పదివేల కూలి భరించాల్సి వచ్చింది. దెబ్బతిన్న దిగుబడులను కొనుగోలు చేయటానికి వ్యాపారులు ముందుకు రాని పరిస్థితి. పెట్టుబడీ దక్కడం లేదని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# విభిన్న ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్



అనంత : బుక్కరాయ సముద్రంలో గంగేశ్వరి నిర్వహిస్తున్న ఫ్లోర్ క్లీనింగ్ యూనిట్‌ను పరిశీలిసున్న డీపీఎం గంగాధర్ పరిశ్రమలు పెట్టి ఉత్పత్తులను సులువుగా తయారు చేసినా మార్కెటింగ్ చేయడం కష్టతరమయ్యేది. డ్వాక్రా మహిళా గ్రూపులు తయారు చేసిన వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యం ఉండేది కాదు. దీంతో విభిన్నంగా ఉన్నా స్థానికంగానే విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించారు. పలు సరికొత్త మార్కెటింగ్ విధానాలను తెరపైకి తీసుకొచ్చి మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దే దిశగా తొలి అడుగుపడింది. ఇప్పుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించి.. ఈ-కామర్స్‌లో విక్రయించుకొనే విధంగా అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. గృహాలంకరణ వస్తువులు, తినుబండారాలు ఏవైనా గ్లోబల్ మార్కెట్‌లో ప్రవేశించాలంటే ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) వేదిక ద్వారా సాధ్యం. ఈ విధానంలో ఇంట్లో నుంచే విక్రయాలు సాగించవచ్చు. ప్రస్తుతం లావాదేవీలు ఆన్‌లైన్ డిజిటల్ తరహాలో ఉన్నాయి. గార్లదిన్నె, నార్పల, రాప్తాడు, బుక్కరాయ సముద్రం, అనంతపురం, డి.హీరేహాళ్, యాడికి, కంబదూరు, పామిడి తదితర ప్రాంతాల్లో వేరుసెనగ, ఆముదం, సన్‌ఫ్లవర్ నూనెలు, పట్టు చీరలు, వాటర్ బాటిళ్లు, డోర్ కర్టెన్లు, గార్మెంట్స్, ఫినాయిల్,
స్వీట్లు, బిస్కెట్లు, మిల్లెట్స్, ఫ్లోర్ క్లీనర్ టూవీలర్ బ్యాగులు, లెదర్ బొమ్మలు, బెల్లం, మసాల పొడర్లు గుర్తించారు. నాణ్యత, నవ్యతతో కూడిన ఉత్పత్తు లకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది.
పలు రకాల ఉత్పత్తులు మంచి గుర్తింపు వస్తోంది. గార్లదిన్నెలో చిరుధాన్యాలతో తయారు చేసిన రాగి మాల్టు, చిక్కీలు, నిప్పట్లు ఇప్పటికే ఓఎన్‌డీసీలో పొందుపరిచారు రుద్రంపేటలో తయారు చేసే గిఫ్టులు, గృహ అలంకరణ వస్తువులను ఆన్‌లైన్‌లో ఉంచారు. రాప్తాడు మండలంలో బిస్కెట్లు తయారీలో మహిళలు ముందుంటున్నారు. జన్మభూమి నగర్‌కు చెందిన ముత్యాలమ్మ మహిళా సంఘం సభ్యురాలు సుమియా డోర్ డెకరేషన్ ఫ్లవర్స్‌ను ఉత్పత్తి చేస్తూ అమ్మకాల్లో ముందుంటోంది.

# బాధ్యత తీసుకోండి...బాగు చేయండి

అనంతపురం:కరవు జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగునీరు అందించే తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ఆధునికీకరణ పనులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో కనీసం తాత్కాలిక మరమ్మతులూ చేయించలేదు. డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువల్లో కంపచెట్లు పెరిగి నీరు చివరి ఆయకట్టుకు అందని పరిస్థితి నెలకొంది. ప్రధాన కాలువ ఎక్కడికక్కడ గండ్లుపడి బలహీనంగా మారింది. ఫలితంగా తుంగభద్ర నీరు 2,600 క్యూసెక్కులకు గాను 1,800 క్యూసెక్కులే తీసుకుంటున్నారు. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆధునికీకరణ పనులపై రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి వేగంగా ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన బాధ్యత కూటమి ప్రజాప్రతినిధులపై ఉంది. ఇప్పుడు ప్రయత్నాలు మొదలుపెట్టి వచ్చే వేసవిలో పనులు జరిపించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గడిచిన ఐదేళ్లలో నిర్వహణ లేకపోవడంతో ప్రధాన కాలువలపై ఉన్న వంతెనలు చాలావరకు కూలిపోయాయి. అక్కడక్కడ గండ్లు పడి కట్ట బలహీనంగా తయారైంది. తూములు ధ్వంసమయ్యాయి. ప్రధాన కాలువపై అత్యవసరంగా చేపట్టాల్సిన 11 పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయా పనులపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చలు జరిపారు. ఈక్రమంలో రూ.35 కోట్లు విలువైన పనులకు జలవనరుల శాఖ అనుమతులు మంజూరు చేసింది. టెండర్లు ఖరారు చేసి వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. రూ.35 కోట్లతో కణేకల్లు చెరువు 3వ తూము, పీఏబీఆర్, ఎంపీఆర్ డ్యాంలకు సంబంధించిన రెగ్యులేటర్లు, అండర్ టన్నెళ్లు, 5 వంతెనలు,



15 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మాత్రమే అనుమతులు ఇచ్చింది. ఆధునికీకరణకు శాశ్వతప్రాతిపదికన పనులు పూర్తి చేస్తేనే ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రజాప్రతినిధులు ఆ దిశగా చొరవ చూపాల్సి ఉంది. 2007లో రూ.463 కోట్ల అంచనాతో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. ఆరు ప్యాకేజీలుగా విభజించి 2019 నాటికి 67 శాతం పూర్తి చేశారు. ధరలు పెరగడంతో మిగిలిన పనులు పూర్తిచేయడానికి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాం. టెండరు ప్రక్రియ పూర్తయ్యాక వేగంగా పనులు జరిగేలా చొరవ చూపుతాం. ఆరు ప్యాకేజీల పరిధిలో ఆధునికీకరణ పనులకు సంబంధించి అంచనాలు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం నుంచి ఆమోదం తీసుకుని వీలైనంత వేగంగా పనులు మొదలుపెడతాం. ప్రధాన కాలువను పటిష్టం చేసి ఆయకట్టులోని ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత తీసుకుంటాం.

# పల్లె చిత్రం.. మారుతోంది



సూళ్లూరుపేట:జిల్లాలోని 34 మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ మేరకు జిల్లాలో రూ.3,907.10 లక్షలతో 911 పనులు చేపట్టారు. ఈనెల 14 నుంచి 20 తేదీల మధ్య ప్రతి పంచాయతీలో పల్లె పండగ పేరుతో భూమిపూజ చేశారు. అనంతరం పనులు పట్టాలెక్కిస్తుండటంతో గ్రామాల్లోని వీధులు చాలావరకు సీసీ రోడ్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. పనులన్నింటినీ సంక్రాంతిలోగా పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇప్పటికే ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించారు. గుత్తేదారులు సంబంధిత ఎంపీడీవోల వద్ద ఎంవోయూ చేసుకోవాల్సి ఉంది. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, పరిశీలించనున్నారు. ఎప్పుడూలేని విధంగా ఈదఫా ఉపాధిహామీ పథకం చీఫ్ విజిలెన్సు ఆఫీసర్‌గా ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించారు. ఎక్కడైనా నిధులను దుర్వినియోగం చేస్తే చీఫ్ విజిలెన్సు ఆఫీసర్ ఆధ్వర్యాన వారి బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోనుంది.నులన్నింటినీ సంక్రాంతిలోగా పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇప్పటికే ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించారు. గుత్తేదారులు సంబంధిత ఎంపీడీవోల వద్ద ఎంవోయూ చేసుకోవాల్సి ఉంది. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. పనులు ప్రారంభించాం .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె పండుగ పేరుతో పనులు ప్రారంభించాం. గ్రామాల్లో రద్దీ ఉండి, ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రోడ్లను గుర్తించి, ఆ మేరకు సీసీ రహదారులు నిర్మిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మాదే. చెల్లింపులు ఎంపీడీవో పరిధిలో జరుగుతాయి.

# రహదారుల అభివృద్ధికి అభ్యంతరం!?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అడవులు విస్తరించిన ప్రాంతాల్లో రహదారుల ప్రగతి కుంటుపడుతోంది.. ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి రూ.కోట్లు కేటాయించినా.. అటవీ శాఖ అనుమతుల్లేవంటూ ఆ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు. దీంతో ఏళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. కంకర తేలి.. గుంతలతో కనిపిస్తున్న ఈ రోడ్డు భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం నుంచి యత్నారం వెళ్లే దారి.. 16 కి.మీ మేర నిర్మాణానికి ప్రభుత్వం రూ.16కోట్లు కేటాయించగా శంకుస్థాపన చేశారు. అనంతరం అటవీ శాఖ అధికారులు అనుమతుల్లేవంటూ నిలిపేశారు. ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. అత్యవసర సమయంలో 108 వాహనం చేరుకోలేని పరిస్థితి.. కొంతవరకు తారురోడ్డు.. కొంత మట్టిరోడ్డుతో కనిపిస్తున్న చిత్రం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి నుంచి దుబ్బగూడెం వరకు వెళ్లే రోడ్డు. 36 కి.మీ దూరం గల రహదారికి 2016-17ఆర్థిక సంవత్సరంలో రూ.35 కోట్లు కేటాయించారు. 2017లోనే ఒప్పందం చేశారు. 18 కి.మీ వరకు తారు రోడ్డు వేశారు.ఇంకా 18 కి.మీ నిర్మాణ పనులు చేస్తుండగా అటవీ శాఖ అనుమతుల్లేవంటూ అడ్డుకుంది. దాంతో కర్నెగండి ప్రజలు వాగులను దాటుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాతఅలుబాక నుంచి సీతారాంపురం వెళ్లే రోడ్డు మధ్యలో ప్రయాణికులు వంకను దాటుతున్న దృశ్యమిది.. ముత్తారం గ్రామాన్ని కలిపే ఈ రహదారి 5.5 కి.మీ ఉంటుంది. రోడ్డు మధ్యలో నాలుగు కల్వర్టులు, తారు వేసేందుకు సర్కారు 2020-21లో రూ.6.5కోట్ల నిధులు కేటాయించింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో 2021 జనవరిలో పనులకు శంకుస్థాపన చేశారు. పనులు మొదలుపెట్టకముందే అనుమతుల్లేవంటూ అటవీ శాఖ అడ్డుకుంది.



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లాయి నుంచి గూడూరు మండలం ఊట్ల వరకు 8కి.మీ రహదారికి సర్కారు 2018లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రూ.3.60 కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించి మధ్యలో కల్వర్టుల నిర్మాణం చేశారు. మట్టిపోసి చదును చేసి కంకర పోశారు. ఇంతలో అటవీశాఖ అధికారులు పనులను అడ్డుకున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ రోడ్ల నిర్మాణ పనుల్లో అటవీ శాఖ అనుమతులపై సమీక్షించారు.నిలిచిన పనుల్లో పురోగతి వస్తుందని ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు. అటవీ స్థలాలకు బదులుగా ప్రభుత్వ స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉంటే వెంటనే కేటాయించి అటవీ అనుమతులు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# బలోపేతం దిశగా బడులు..



మానుకోట: హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో మండల విద్యాశాఖాధికారులకు విద్యావిషయక, పరిపాలనా అంశాలకు సంబంధించి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శిక్షణ నిర్వహించనుంది. విద్యాశాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలపై సమగ్రశిక్ష పథకాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తారు. కొన్నేళ్లుగా జిల్లాలో కేవలం ముగ్గురు రెగ్యులర్ ఎంఈఓలతో మాత్రమే నడుస్తోంది. గత నెలాఖరులో మండలాల్లోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకే ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పజెపుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకుజిల్లాలో 18మండలాలకు ఎంఈఓలు నియమితులయ్యారు. అన్ని మండలాలకు విద్యాశాఖాధికా రులు రావడంతో బడులు బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఎంఈఓలు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది కొత్తవారు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎంఈవోలందరికీ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. మండల విద్యావ్యవస్థలో ఎంఈఓలు నిర్వహించే బాధ్యత కీలకం.

విద్యాశాఖ ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన విద్యాపథకాల సక్రమ అమలుకు వీరి పర్యవేక్షణ ప్రధానం. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు పేరిట 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలవుతోంది. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం లిప్ కార్యక్రమం జరుగుతోంది. త్వరలో జాతీయ సాధన సర్వే (నాస్)ను నిర్వహించనున్నారు. ఇంకా పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకం,పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ లాంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యాప్రమాణాల పెంపుదల, సక్రమ పరిపాలనపై ఎంఈఓలకు ఇచ్చే ఈ శిక్షణ బడుల బలోపేతానికి దోహదపడగలదని భావిస్తున్నారు.

# మోడల్ మార్కెట్‌కు మోక్షం ఎప్పుడో?

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.61 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్(సమీకృత శాకాహార, మాంసాహార దుకాణ సముదాయ భవనం) ప్రారంభోత్సవానికి మోక్షం లభించడం లేదు. 2021లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భవన సముదాయానికి పలు పథకాల కింద రూ. 5.61 కోట్లు మంజూరు చేసింది. స్థల సేకరణ సమస్య, వ్యాపారుల మధ్య విభేదాలతో సకాలంలో పనులు ప్రారంభం కాలేదు. గాంధీపార్కులో తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. సభలు, వాకింగ్, క్రీడలు, ఇతర కార్యక్రమాలకు వినియోగించాల్సిన గాంధీ పార్కును ఖాళీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణంలో వివిధ ప్రాంతాల వారికి సౌకర్యంగా ఉండేందుకు కొత్త బజార్‌లో మూడు బ్లాకుల్లో ఈ సమీకృత భవన నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం, పట్టణ ప్రగతి, 14వ ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ నిధులు, ఎస్‌డీఎఫ్ పథకాల నుంచి రూ.5.61 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారు ఆలస్యంగా పనులు ప్రారంభించారు. చేసినపనులకు బిల్లులు రానందున గుత్తేదారు నిర్మాణ పనులను నిలిపివేశారు. ఇతర పథకాల ద్వారా గుత్తేదారుకు నిధులు చెల్లించినా, సరిపోవడం లేదంటూ 20 శాతం పనులను వదిలివెళ్లారు. పూర్తిగా పనులు కాకముందే 2023 మే 30న అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హడావుడిగా భవనాన్నిప్రారంభించి వెళ్లారు. ఆఒక్కే రోజు వ్యాపారం జరిగింది. మళ్లీ ఆభవన సముదాయం ఖాళీగా ఉండడంతో మద్యపాన ప్రియులకు, అసాంఘికకార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఆసముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు పరికరాలను, ఇతర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.అప్పటి నుంచి ఆభవనం నిరుపయోగంగానే ఉంటోంది. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మురళీనాయక్ ఆ భవనాన్ని సందర్శించి





అసంపూర్తిగా ఉన్న కొన్ని పనులతోపాటు దుకాణ సముదాయం లోకి కోతులు జొరబడకుండా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించా రు. ఎస్‌డీఎఫ్ నుంచి రూ. 90లక్షలు మంజూరు చేశారు. ఆ పనులు పూర్తయిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వివాదంతో భవనం ప్రారంభం కావడం లేదు.దుకాణాల కేటాయింపులో అనుకూలమైన గదులు కేటాయిస్తామని కొందరు దళారులు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలుఉండడంతో ముఖ్య ప్రజాప్రతినిధి సంబంధిత అధికారులపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. అందరి సమక్షంలో డ్రా పద్ధతిన దుకాణాలు కేటాయిస్తే వివాదాలు ఉండవని స్థానికులు సూచిస్తున్నారు. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఆ భవనాన్ని వారం రోజుల్లో ప్రారంభించకుంటే తాము ఆక్రమించుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో భవన ప్రారంభం వివాదం చర్చనీయాంశంగా మారింది. కాగా సమీకృత మార్కెట్ భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీందర్ తెలిపారు.

# కొనుగోళ్లలో జాప్యం..దళారుల ఇష్టారాజ్యం!



జనగామ:ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు కొనుగోలుప్రక్రియలో ఎదురు చూపులు తప్పడం లేదు. వరి కోతలు పూర్తయి, ధాన్యాన్ని ఆరబోసి అమ్మకాలకు సిద్ధం చేసినా, క్రయవిక్రయాలు ఎప్పుడు జరుగుతాయోనని రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలుజిల్లాలో 30శాతం మాత్రమే ప్రారంభం కావడంతో, అన్నదా తలు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. రాష్ట్రంలో ని మిగతా జిల్లాలతో పోలిస్తే జనగామలో వాతావరణ, వనరుల దృష్ట్యా విభిన్నమైన సాగు కొనసాగుతోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే 30-45 రోజుల ముందస్తుగానే సాగు పనులు ప్రారంభమవుతాయి. దీంతో వరి కోతలు సెప్టెంబరు చివరి నుంచే ప్రారంభం కావడంతో ధాన్యం దిగుబడి వస్తోంది. అధికారులు ఇందుకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడంతో ప్రైవేటులో దళారులు తక్కువకే కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వానాకాలంలో 2.06లక్షలఎకరాల్లో సన్న, దొడ్డు రకాల వరి సాగుకాగా4.20 లక్షల మె.ట ధాన్యం దిగుబడి రానుందని అధికారులు అంచనా.ఇందుకు తగ్గట్లుగానే కేంద్రాల నిర్వహణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో ధాన్యం తూర్పార పట్టిస్తున్న రైతు పేరు నామాల ఎల్లయ్య జనగామ మండలం వడ్లకొండ గ్రామం. స్థానికంగా గత 10 రోజుల క్రితం 50 బస్తాల ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై ఎనిమిది రోజులు పూర్తయినా, ఇంకా ప్రక్రియ జరగడం లేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగితే గన్ని సంచులు రాలేదంటూ కాలం వెళ్లదీస్తున్నారని రైతు వాపోయాడు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 30-40 శాతం కోతలు పూర్తైనా జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలతోనే సరిపెడుతోంది. కేంద్రాలకు రావాల్సిన గన్ని సంచులు అందకపోవడం, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు లేకపోవడంతో వర్షాల ముప్పు, ధాన్యం ఆరబోతకు రైతులు వేచి చూడలేక సాధ్యమైనంత వరకు ప్రైవేటు వ్యాపారులకు రూ.1800-1900 వరకు విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

# మాన్యం భూమి మాయం!

సూర్యాపేట:జిల్లాలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దేవాలయాల సంఖ్య 146. ఈ దేవాలయాలకు అనుబంధంగా 7,332 ఎకరాల భూమి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఆయా భూముల్లో 3,477 ఎకరాల భూమిని లీజ్‌కు ఇచ్చారు. ఆయా భూముల ద్వారా రూ.1.44 కోట్ల ఆదాయం వస్తుంది. 1,506 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్లు గుర్తించారు. దేవుడి మాన్యం భూములను చాలాఏళ్లుగా కొంతమంది సాగు చేస్తున్నారు. దేవాలయాల భూములు రిజిస్ట్రేషన చేయించడానికి అవకాశం లేదు. అయినా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. చివ్వెంల మండలం ఉండ్రగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి చెందిన 11ఎకరాల భూవివాదం అటవీ, దేవాదాయ శాఖల మధ్య నడుస్తోందన్నారు. దేవుడి భూములను కబ్జా చేసిన 9 మందిపై హైకోర్టులో, దేవాదాయ శాఖ ట్రిబ్యూనల్‌లో 12మందిపై కేసులు నడుస్తున్నాయి. దేవుడి మాన్యం భూముల ఆక్రమణ కేసులు ఒక్కటి కూడా రెవెన్యూ శాఖలో లేవని అసిస్టెంట్ కమిషనర్ సులోచన తెలిపారు. దేవుడి మాన్యం భూములను సాగు చేస్తున్న రైతులు ఏడాదికి రూ.3,500లు కౌలు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయినప్పటికీ చాలా మంది రైతులు చెల్లించిన దాఖలాలు లేవు. ఆత్మకూరు(ఎస్) మండలం కందగట్ల గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 654 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను కోడూరు, కొమ్మాల, కందగట్ల, మంగలితండా, లోయపల్లి, తిమ్మాపురం, కోమటపల్లి గ్రామాలకు చెందిన రైతులు కబ్జా చేసి సాగు చేస్తున్నారు. ఈ భూముల మీదుగా ఎస్సారెస్పీ కాల్వ తవ్వడంతో దేవాదాయ శాఖకు ప్రభుత్వం అప్పట్లో కొంత పరిహారం చెల్లించింది. ఆ డబ్బులతోనే దేవాలయ అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద వేతనాలను చెల్లిస్తున్నారు. కబ్జా చేసుకుని వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి అధికారులు కౌలు వసూలు చేయడంలేదు. కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నా దేవాలయానికి ఆదాయం ఒక్క పైసా కూడా



రావడంలేదు. సన్నకారు రైతులే కాకుండా బడారైతులు సైతం దేవుడి మాన్యం భూములు కబ్జా చేశారు. అర్వపల్లి మండలంలోని శ్రీయోగానంద లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూములు సుమారు 750 ఎకరాలకు పైగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూములన్నీ ఆ మండలంలోని కొన్ని గ్రామాలు, తండాలకు చెందిన వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకుని సాగు చేస్తున్నారు. అయితే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి అధికారులు నోటీసులు ఇచ్చి మౌనంగా ఉండిపోయారు. అయితే ఆయా భూముల సర్వే నెంబర్లను బయటకు వెల్లడించడానికి కూడా అధికారులు జంకుతున్నారు. భూములన్నీ ఇప్పటికే అన్యాక్రాంతం కావడంతో వాటిని తిరిగి తమ పరిధిలోని తీసుకురావడానికి అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. అర్వపల్లి మండలకేంద్రంలోని సర్వే నెంబరు 220 నుంచి 224 వరకు, 226 నుంచి 276 వరకు, 278 నుంచి 292 వరకు, 327 నుంచి 351 వరకు, 451 నుంచి 455 వరకు దేవుడి మాన్యం భూములు ఉన్నట్లు సమాచారం. ఈ భూములను కబ్జా చేసి సాగులో ఉన్న రైతులు నుంచి ధూప, దీప, నైవేద్యం కింద దేవుడి మాన్యం వసూలు చేయడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు.

# మద్దతు ధరలేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు..!?



ఖమ్మం: బహిరంగ మార్కెట్లో తెల్ల బంగారం ధరలు తిరోగమనం దిశకు చేరుతుండడంతో పంటను సాగు చేసిన రైతులు చిత్తు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాణిజ్య పంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్న పత్తిని ఉమ్మడి జిల్లా రైతులు గడిచిన కొన్నేళ్లుగా ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. అనువైన నేలలు పుష్కలంగా ఉండడంతో దశాబ్దాలుగా రైతులు పత్తి సాగుకు ప్రాధాన్యమిస్తున్నారు. అదే తరహాలో ఈ ఏడాది కూడా ఏకంగా 2.10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. సాగు ఆరంభంలో భౌగోళిక, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడం, గులాబీరంగు పురుగు ఉధృతి కూడా లేకపోవడం వంటి కారణాలతో రైతులు రెట్టింపు ఉత్సాహంతో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. తీరా పంట పూత, కాత దశకు చేరుకునే సమయంలో ఒక్కసారిగా వరుస తుపాన్లు, రికార్డు స్థాయి వర్షాలు, భారీ వరదలు వచ్చాయి. దీంతో పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు నిరాశ ఎదురైంది. వరదల కారణంగా కొన్ని మండలాల్లో ఈ పంట మొత్తానికే తుడిచిపెట్టుకుపోయింది. వర్షాలను తట్టుకొని పంట నిలిచిన ప్రాంతాల్లో పత్తి చీడపీడల ఆశించడం వంటివి ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పంటను కాపాడుకునేందుకు రైతులకు మరింత పెట్టుబడి భారం పెరిగింది. అప్పటికే మార్కెట్లో పత్తి ధర క్వింటాకు రూ.8 వేల వరకు పలుకుతుండడంతో మద్దతుకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని రైతులు అంచనా వేశారు. తీరా కొత్త పంట మార్కెట్‌కు చేరుకునే సమయంలోనే ప్రైవేట్ ఖరీదుదారులు వారి మాయాజాలానికి తెరతీశారు. దీంతో నెల రోజుల నుంచి పత్తి ధరలు పతనమవుతూ వస్తున్నాయి. పేరుకు మాత్రం ఒకటీ రెండు లాట్లకు గరిష్ఠ ధర ఆన్‌లైన్‌లో బిడ్డింగ్ చూపుతున్నారు. మిగిలిన పంటకు రూ.5,500 నుంచి రూ.6,500 వరకే ధర పెడుతున్నారు. అయితే భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు కూడా తలికిందులవుతున్నాయి. గడిచిన మూడు నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో పత్తిసాగు గణనీయంగా పెరుగుతోంది. మార్కెటింగ్‌కు అనువైన అవకాశాలు, జిన్నింగ్ మిల్లులు ఉండడంతో ఇదే అదునుగా భావించి రైతులు.. తెల్లబంగారం సాగు చేస్తున్నారు. అయితే రాన్రానూ బీటీ విత్తనాల్లో నాణ్యతా లోపం, కాస్త భిన్నమైన వాతావరణం కారణంగా ఈ ఏడాది తీవ్రనష్టాలను మిగిల్చింది. సాధారణంగా ఎకరానికి పంట సాగు దిగుబడి 10 - 15 క్వింటాళ్లు వస్తుంది. అయితే ఈ ఏడాది ఎకరానికి 4 %-% 5 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. దీంతో సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా పూడే అవకాశం లేదని వాపోతున్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

మామిళ్లగూడెం:రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా తమ ప్రభు త్వం చర్యలు తీసుకుంటున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో టీస్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్, బస్టాప్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని, వారు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. ఏటా స్వయం సహాయక సంఘాలకు రూ.20 వేల కోట్లను వడ్డీలేని రుణాలుగా అందిస్తామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీకి అవసరమైన అద్దె బస్సుల సరఫరాను ఇక నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ.. మహిళాశక్తి క్యాంటీన్ ఏర్పాటు వల్ల



ఇక్కడ 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగులు, హస్తకళల అభివృద్ధి సంస్థల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సుబ్బారావు, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్వో రాజేశ్వరి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీల్లో అరకొర సేవలు





అశ్వారావుపేట: చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది కొరత వేధిస్తున్నది. ఖాళీలను భర్తీ చేయకుండా సర్దుబాటు చర్యలతో సరిపెడుతుండడంతో ఉన్నవారిపై అదనపు భారం పడుతున్నది. పక్క కేంద్రాల సిబ్బందిని సర్దుబాటు చేస్తుండడంతో రెండు కేంద్రాలకు న్యాయం చేయలేక పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. కేంద్రాలు మూతపడకుండా నామమాత్రంగా విధులు ముగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనికి మించిన భారంగా మారింది. ఆయాలు లేనిచోట అంగన్‌వాడీ టీచర్లే పిల్లలకు భోజనం తయారు చేస్తున్నారు. టీచర్లు లేనిచోట పిల్లలు ఖాళీగా కూర్చొని ఆడుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉండడంతో పనిచేస్తున్న సిబ్బందికి అదనపు పనిభారం తప్పడంలేదు. ప్రతిరోజూ ఆయాలు ఇంటి నుంచి పిల్లలను కేంద్రాలకు తీసుకొచ్చి వంటచేసి వడ్డించడం, తిరిగి పిల్లలను ఇండ్లకు పంపించడం చేస్తుంటారు. ఇక టీచర్ విద్యాబుద్ధులతోపాటు ప్రీ స్కూల్ సమయంలో ఆటలు నేర్పిస్తుంది. కానీ కొన్ని కేంద్రాల్లో ఆయాలు లేకపోవడంతో వారి బాధ్యతలను టీచర్లే చేస్తున్నారు. దీంతో సమయంలేక పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నారు. ఇక టీచర్లు లేని కేంద్రాల్లో విద్యాబోధన అందడం లేదు.. ఆయాలు పిల్లలను చూసుకుంటూ వంట చేసి వడ్డించి ఇండ్లకు పంపిస్తున్నారు. ఇన్‌చార్జి బాధ్యతలు మోస్తున్న టీచర్లు వారంలో ఒకటీ రెండ్రోజులు ఆ కేంద్రాలకు వెళ్తున్నారు. కేంద్రాలు దూరం కావడంతో వచ్చి వెళ్లడానికే సమయం సరిపోతుందంటూ టీచర్లు చెబుతున్నారు. ఖాళీలను భర్తీ చేసి అదనపు బాధ్యతల నుంచి ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతలకు సేవలు అందుతున్నాయి. మూడేళ్లలోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు, పాలు పంపిణీ, ఆరేళ్లలోపు పిల్లలకు పప్పు, ఆకుకూరలతో భోజనం, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణ చర్యలు తదితర కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతుంటాయి. విద్యార్థులకు ఆట వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్యను టీచర్లు అందిస్తారు. సిబ్బంది కొరత కారణంగా చాలా కేంద్రాల్లో ఈ సేవలన్నీ సక్రమంగా అందడం లేదు. ఆయా లేకపోవడంతో అదనపు పనులు చేయడం చాలా భారంగా ఉంటోంది. ఇండ్లకు వెళ్లి పిల్లలను కేంద్రా లకు తీసుకురావడంతోపాటు వంట చేసి వడ్డించటం, పిల్లలను తిరిగి ఇండ్లకు పంపించే బాధ్యత టీచర్లపైనే పడుతున్నది. దీనివల్ల ప్రీ స్కూల్ నిర్వహించలేకపోతున్నాం.

# వేగంగా ప్లేట్ లెట్ కౌంట్ పెంచేసే జ్యూస్.. డెంగ్యూ నుంచి త్వరగా రికవరీ అవొచ్చు..



డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున కోలుకునేందుకు సరైన ఆహారం కీలకమని గుర్తుంచుకోవడం ముఖ్యం. కొన్ని రకాల పండ్లు, కూరగాయల రసాలు ప్లేట్ లెట్స్ సంఖ్యను పెంచుతాయని.. రోగ నిరోధక శక్తిని బూస్ట్ చేస్తాయని చెప్తున్నారు నిపుణులు. ఇవి వేగంగా కోలుకునేందుకు సహాయపడుతుండగా.. అవేంటో చూద్దాం. బచ్చలికూర, కాలే వంటి ఆకు కూరల్లో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. డెంగ్యూ సమయంలో కోలుకోవడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ ఐరన్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, అల్లం, పుదీనా రోగనిరోధక శక్తి, జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి. వీటన్నింటినీ జ్యూస్ గా తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ పునరుత్పత్తికి సహాయపడుతుంది. గుమ్మడికాయ 'విటమిన్ ఎ'కు అద్భుతమైన మూలం. కాగా ఇది ప్లేట్‌లెట్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. డెంగ్యూ రికవరీ సమయంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇనుము అధికంగా ఉండే దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్లేట్‌లెట్ కౌంట్‌ను మెరుగుపరచడమే కాకుండా, డెంగ్యూ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. గిలోయ్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేస్తుంది. ప్లేట్‌లెట్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. ఉసిరి లేదా అల్లంతో కలిపినప్పుడు.. అదనపు యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది.

బొప్పాయి ఆకు రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ను గణనీయంగా పెంచుతుందని.. అలసట, బలహీనత వంటి డెంగ్యూ లక్షణాలను తగ్గిస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది. గోధుమ గడ్డి క్లోరోఫిల్, విటమిన్స్ కు గొప్ప మూలం. ఇది ప్లేట్‌లెట్ స్థాయిలను పెంచడానికి.. శరీరం పునరుద్ధరణ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కలబంద శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేయడంలో సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. డెంగ్యూ సమయంలో మెరుగైన ప్లేట్‌లెట్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. 'విటమిన్ సి' సమృద్ధిగా ఉన్న ఆరెంజ్ జ్యూస్ ప్లేట్‌లెట్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోగనిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. డెంగ్యూ జ్వరం నుంచి త్వరగా కోలుకునేందుకు హెల్ప్ చేస్తుంది.

# కస్టమర్లూ తస్మాత్ జాగ్రత్త.. మార్కెట్లో విరివిగా నకిలీ ఆలుగడ్డలు..!

ఈ మధ్య కాలంలో కల్తీల బెడద బాగా పెరిగిపోతోంది. దాంతో వినియోగదారులు ఏది కల్తీనో, ఏది స్వచ్ఛమైనదో తేల్చుకోలేక తీవ్ర అయోమయానికి లోనవు తున్నారు. వ్యాపారులు కస్టమర్ల ఆరోగ్యం కంటే వారు వెనకేసుకునే కాసులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప్పు కల్తీ,పప్పుకల్తీ, వంటనూనె కల్తీ, పాలు కల్తీ, బియ్యం కల్తీ, మాంసం కల్తీ, ఆఖరికి తాగే మంచినీళ్లు కూడా కల్తీ. ఇలా అన్నీ కల్తీ మయం అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో కల్తీ వెలుగులోకి వచ్చింది. కొత్తగా ఆలుగడ్డలను కూడా కల్తీ చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలో ఇటీవల జరిగిన ఫుడ్ సేఫ్టీ అధికారుల రైడింగ్‌లో పెద్ద సంఖ్యలో నకిలీ బంగాళాదుంపలు బయటపడ్డాయి. వాడిపోయిన బంగాళాదుంపలు తాజాగా కనిపించడం కోసంవ్యాపారులు వాటికి కెమికల్స్ పూస్తున్నారు. లాభాల కోసం కక్కుర్తితో వినియోగదారుల ఆరోగ్యాలను ఫణంగా పెడుతున్నారు. కాబట్టి కస్టమర్లు ఆలుగడ్డలు కొనేటప్పుడు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవి నకిలీవో,ఏవీఅసలువో పరిశీలించి కొనుగోలు చేయాలి. అదృష్టవశాత్తు నకిలీ ఆలుగడ్డలను గుర్తించడానికి కొన్ని సులువైన మార్గాలు ఉన్నాయి. నకిలీని ఎలా గుర్తించాలి..? వాసన : నిజమైన ఆలుగడ్డలు సహజమైనమట్టి వాసన కలిగి ఉంటాయి. అందుకు విరుద్ధంగా నకిలీ ఆలుగడ్డలు కృత్రిమమైన రసాయనాల వాసన కలిగి ఉంటాయి. రంగు : ఆలుగడ్డను కత్తిరించి చూడాలి. నకిలీ ఆలుగడ్డ అయితే లోపల,



బయట వేర్వేరు రంగులో కనిపిస్తుంది. స్వచ్ఛమైన ఆలుగడ్డ రంగు లోపల, బయట ఒకేలా ఉంటుంది. నీటి పరీక్ష : ఆలుగడ్డలను నీటిలో వేయడం ద్వారా కూడా ఏది నకిలీనో, ఏది స్వచ్ఛమైనదో గుర్తించవచ్చు. నకిలీ ఆలుగడ్డలు రసాయనాల కారణంగా నీళ్లలో తేలుతూ ఉంటాయి. కానీ స్వచ్ఛమైన, తాజా ఆలుగడ్డలు నీళ్లలో మునిగిపోతాయి. మట్టి : నకిలీ బంగాళాదుంపలపైఉన్న పూత మట్టి నీళ్లలో వేయగానే సులువుగా కరిగిపోతోంది. కానీ స్వచ్ఛమైన ఆలుగడ్డలపై ఉండే సహజమైన మట్టి అంత సులువుగా పోదు. అదిపోవాలంటే గట్టిగా రుద్ది కడగాల్సి వస్తుంది. తొక్క : ఆలుగడ్డలను కడిగేటప్పుడు స్వచ్ఛమైన ఆలుగడ్డలపై ఉండే పొట్టు సులువుగా ఊడిపోతుంది. కానీ నకిలీ ఆలుగడ్డలపై ఉండే పొట్టు వాడిపోవడంవల్ల అంత సులువుగా ఊడదు.

# బీరు తాగితే నిజంగా బరువు పెరుగుతారా?

సన్నగా, బలహీనంగా ఉన్నవారు కనిపించగానే.. రోజుకో బీరు తాగు లావైపోతావు అని సలహా ఇస్తుంటారు. నిజంగా బీరు బరువును పెంచుతుందా? అంటే అవుననే చెప్తున్నాయి అధ్యయనాలు. ఎందుకంటే బీరు కేలరీ ఫ్రీ కానే కాదు. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు, ఆల్కహాల్, కొవ్వులు.. కేలరీల కంటెంట్‌కు దోహదం చేస్తాయి. ఆల్కహాల్ కంటెంట్, వినియోగించే పదార్థాలు, తయారు చేసే ప్రక్రియ వంటి అంశాలపై ఆధారపడి కేలరీల సంఖ్య మారుతుంది. సాధారణ బీరు దాదాపు 355 ml ఉండవచ్చు, ఇందులో దాదాపు 150 కేలరీలు ఉంటాయి, క్రాఫ్ట్ బీర్లు, స్టౌట్‌లలో మరింత ఎక్కువగా ఉంటాయి. అనేక అధ్యయనాలు బీర్ వినియోగం, బరువు పెరుగుట మధ్య సంబంధాన్ని వివరించాయి. మితమైన బీర్ వినియోగం నేరుగా బరువు పెరగడానికి దారితీయకపోవచ్చు, అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కేలరీలు పెరగడానికి దోహదం చేస్తుంది. దీని ఫలితంగా కాలక్రమేణా బరువు పెరగవచ్చు. అంతేకాకుండా బీర్‌లోని ఆల్కహాల్ కంటెంట్ జడ్జిమెంట్ ను దెబ్బతీస్తుంది. పేలవమైన ఆహార ఎంపికలకు దారితీస్తుంది. బరువు పెరిగేందుకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, బీర్‌తో సహా అధిక ఆల్కహాల్ వినియోగం అధిక కేలరీలు తీసుకోవడానికి దారితీస్తుంది. ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది. జర్నల్ ఒబేసిటీ రివ్యూస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. అధిక ఆల్కహాల్



వినియోగం జీవక్రియ ప్రక్రియలకు అంతరాయం కలిగిస్తుంది. బరువు పెరగడానికి దారితీస్తుంది. ముఖ్యంగా పొత్తికడుపు ప్రాంతం చుట్టూ కొవ్వు పెరుగుతుంది. తక్కువ కేలరీల బీర్లు లేదా లైట్ బీర్‌లను ఎంచుకోవడం వల్ల తక్కువ కేలరీలను పొందే అవకాశం ఉంటుంది. బరువు పెరిగే అవకాశం ఉండదు. శారీరక శ్రమతో అధిక కేలరీలను తగ్గించేందుకు ట్రై చేయండి. అయితే సమతుల్య ఆహారంలో భాగంగా అప్పుడప్పుడు బీరును ఆస్వాదించడం బరువుపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం లేదు.

# ఒళ్లు గుల్ల చేసే కీళ్ల నొప్పులు

ఈ మధ్య కాలంలో కీళ్ల నొప్పులు అనే పదం చాలా మంది నోట సాధారణంగా వింటున్నాం. అదే ఓ పది పదిహేనేండ్ల కిందటైతే కేవలం 60 ఏండ్లు దాటినవారిలో మాత్రమే ఈ సమస్య కనిపించేది. కానీ అభివృద్ధికి, పెరుగుతున్న పరిజ్ఞానానికి సమాంతరంగా మనుషుల్లో అనారోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు వయసు పైబడినవారిలో కనిపించే కీళ్ల నొప్పుల సమస్య (ఆర్థరైటిస్) ఇప్పుడు 20- 40 ఏండ్లవారిలోనూ చూస్తున్నాం. అయితే, నిజానికి ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఏ వయసువారి కైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీన్ని దీర్ఘకాలిక వ్యాధిగా చెప్పవచ్చు. అలానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అంటూ లేదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు. ఒకప్పుడు ఆర్థరైటిస్‌కు చికిత్స అంతగా అందుబాటులో లేదు. అయితే, దశాబ్ద కాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలకు ప్రత్యేక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఇక మనలో చాలామందికి కీళ్లనొప్పులను చాలా తేలిగ్గా తీసుకుంటారు. సమస్యపై అవగాహన లేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు. అందుకని కీళ్లనొప్పుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది అక్టోబర్ 12న ప్రపంచవ్యాప్తంగా 'వరల్డ్ ఆర్థరైటిస్ డే'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ నేపథ్యంలో కీళ్లనొప్పులు ఎందుకు వస్తాయి, వాటి వల్ల కలిగే అనర్థాలేంటి, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు తదితర అంశాలను గురించి తెలుసుకుందాం. కీళ్లకు సంబంధించిన వ్యాధులను




ఆర్థరైటిస్ డిసీజెస్ అంటారు. వీటిలో చాలా రకాలు ఉంటాయి.
కానీ ప్రధానంగా మూడు రకాలు సెప్టిక్ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ ఎక్కువమందిలో కనిపిస్తుంటాయి.
ఇక ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అనేది ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా కనిపించే సమస్యగా చెప్పవచ్చు. ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే ఆర్థరైటిస్‌ను సెప్టిక్ ఆర్థరైటిస్ అంటారు. కీళ్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు లేదా శరీరంలో వచ్చిన ఇన్ఫెక్షన్స్‌కీళ్లకు వ్యాప్తి చెందినప్పుడు సెప్టిక్ ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలుంటాయి. దీనివల్ల తీవ్రమైన కీళ్లనొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వయసు రీత్యా వచ్చే కీళ్లనొప్పులను ఆస్టియో ఆర్థరైటిస్ అంటారు.


## 'అవకాశాల కోసం కమిట్‌మెంట్'.. అనన్య నాగళ్ల అదిరిపోయే సమాధానం!



అనన్య నాగళ్ల ప్రస్తుతం పొట్టేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తంత్ర, డార్లింగ్ సినిమాలతో అలరించిన అనన్య మరోసారి అభిమానులను అలరించనుంది. సాహిత్ మోతూకూరి డైరెక్షన్‌లో వస్తోన్న పొట్టేల్ మూవీలో అనన్య లీడ్ రోల్‌లో కనిపించనుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. అయితే ఈవెంట్‌కు హాజరైన అనన్య నాగళ్లకు ఊహించని ప్రశ్న ఎదురైంది. ఓ జర్నలిస్ట్ క్యాస్టింగ్ కౌచ్ గురించి అడిగింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు? ఇండస్ట్రీలో అవకాశాలు ఇవ్వాలంటే కమిట్‌మెంట్ అడుగుతారని టాక్ ఉంది.. మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా? అని అనన్యను ప్రశ్నించింది. దీనిపై అనన్య మాట్లాడుతూ..'నాకైతే ఇలాంటి అనుభవం ఎదురుకాలేదు. మీరు తెలుసుకోకుండా వందశాతం ఉంటుందని ఎలా చెబుతున్నారు. ఇండస్ట్రీలో అలా జరుగుతుంది అని చెప్పడం వందశాతం తప్పు. అవకాశం రావడం కంటే ముందే కమిట్‌మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదు. ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయి. మీకు అనుభవం లేకపోయినా ఎలా అడుగుతున్నారు.. నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవు' అని అన్నారు. కాగా.. అనన్య నటించిన పొట్టేల్ సినిమా ఈనెల 25న థియేటర్లలో సందడి చేయనుంది.

# వయ్యారాల వలలు విసురుతున్న విరూపాక్ష బ్యూటీ..








పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్?గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. మలయాళంలో అనేక చిత్రాల్లో నటించిన సంయుక్త మీనన్ తెలుగులో పవర్ స్టార్ తో పరిచయం అయ్యింది.పవన్ కళ్యాణ్,రానా హీరోగా నటించిన భీమ్లానాయక్ తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్‌గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. తన అందంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో ఈ బ్యూటీకి యూత్ లో మంచి క్రేజ్ వచ్చేసింది.ఆతర్వాత సాయిధరమ్ తేజ్ సరసన విరూపాక్ష, ధనుష్ జోడిగా సార్ చిత్రాలతో హిట్స్ అందుకుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ గోల్డెన్ బ్యూటీగా పేరు సొంతం చేసుకుంది.అయితే సంయుక్తకు తెలుగులో మాత్రం అంతగా అవకాశాలు రాలేదు. నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన ఈ ముద్దుగుమ్మకు కెరీర్ మాత్రం ఇప్పుడు సైలెంట్ అయ్యింది. చివరగా కళ్యాణ్ రామ్ సరసన డెవిల్ చిత్రంలో కనిపించింది సంయుక్త. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న స్వయంభూ చిత్రంలో నటిస్తుంది. తాజాగా ఈ అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నటి వరకు పద్ధతిగా పక్కింటి అమ్మాయిగా కనిపించిన ఈ వయ్యారి.ఇప్పుడు అందాలు ఆరబోస్తూ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. దాంతో ఈ అమ్మడు కూడా గ్లామరస్ పాత్రలకుఓకే చెప్పడానికి రెడీ అవుతుందని అంటున్నారు నెటిజన్స్. ఏదేమైనా సంయుక్త అందాలు అదుర్స్ అంటున్నారు కుర్రకారు.

## కైపెక్కిస్తున్న కీర్తిసురేష్.. బాలీవుడ్ ఆడియన్స్ కు క్లీన్ బౌల్డ్ చేసేలా ఉందిగా..



తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు.కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ..ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది.హిందీలో బ్యాక్ టూ బ్యాక్ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది. కీర్తి ఫస్ట్ బాలీవుడ్ మూవీ ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది. కీర్తి రెమ్యునరేషన్ కూడా భారీగా అందుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ అమధ్యకీర్తి తన అందాలతో ఆకట్టుకుంటుంది. బా లీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఈ భామ తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొడుతోంది. అయితే ఈ అమ్మడికి అప్పుడే బాలీవుడ్ నీళ్లు పడ్డాయి అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. హిందీలో ఆఫర్స్ కోసమే కీర్తి అందాలు ఆరబోస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215